INDIRA BHOOMI Phone: Editorial—72127
HYDERABAD ANDHRA PRADESH Office—Three Lines—72126

Reg. H. 309

ఉదయం**

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

నంపుటి : 10 సంచిక 124 * సికిందరాబాద్ 6—2—1970 శుక్రవారం * 6 పేజీలు : 12 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్రీ.శ. 967 ఏప్రిల్ 1 నుంచి
క్యాబరేట్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3—00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు „ 2—00
కంపెనీ టెండర్లు, కోర్టుకోటేషనులు, „ 4—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (పర్ ఛార్జీ అదనం)
వివరాలకు : అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి విస్తృతాధికారాల కల్పన

రేపో మాపో కేంద్రం నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం

తొందరపడి పార్టీనుండి వైదొలగరాదని రాష్ట్ర కాంగ్రెస్ వాదులకు సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (యు ఎన్.ఐ, పి.టి.ఐ)

ఉద్యోగ వ్యవహారాలు, బడ్జెట్ విషయంలో తెలంగాణా ప్రాంతీయ సంఘం అధికారాలను విస్తృత పరచడానికి కేంద్ర మంత్రివర్గం ఒక పథకం సిద్ధపరచినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తెలంగాణా సమస్యపై మంత్రి పరానికి చెందిన ఆంతరంగిక వ్యవహారాల కమిటీ వెంటనే ఒక పాలసీ ప్రకటన చేయబోతూ ఉండగా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు ఆ ప్రకటనను ఒకటి రెండు రోజులపాటు ఆపి ఉంచి, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ రామచంద్రారెడ్డి వంటి తెలంగాణా నాయకులతో సంప్రదింపులు జరిపాలని సూచించినట్లు, ఆ మేరకు మంత్రివర్గ కమిటీ పాలసీ ప్రకటనను వాయిదా వేసినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా నాయకులు తీవ్రమైన చర్యలు తీసుకోబోయే ముందు మరొకసారి ప్రధానితో చర్చలు జరిపి చూడాలని శ్రీ దామోదరం సంజీవయ్యకూడా కోరారు. చర్చలకు వారు సుముఖంగా ఉన్న పక్షంలో ప్రధానిండుండి ఆహ్వానాలు అందాలని ఆయన తెలిపారు.

తెలంగాణా నాయకులను సంప్రదించి చర్చలకు రప్పించేబాధ్యతను శ్రీ సంజీవయ్యకు అప్పగించినట్టు తెలుస్తున్నది.

శ్రీ చొక్కారావు, శ్రీ సంజీవయ్య నిన్న ప్రధానితో చెరి అరగంట సేపు చర్చలు జరిపారు. ఈ చర్చలకు ప్రధాని ఇప్పుడు శ్రీ చొక్కారావు ఒక్కరినే ఆహ్వానించింది. దానికి కారణం రెండు కాంగ్రెస్‌లు, జన సంఘం, పి.ఎస్.పి. యస్.యస్.పి. కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, మజ్లిస్ సభ్యులతో కూడుకున్న ప్రాంతీయ సంఘం చేత శ్రీ చొక్కారావు 1967 నుండి ఇప్పటివరకు అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగా ఆమోదింపజేయడమే. అది చాలా గొప్ప విషయమని ఢిల్లీవారు భావిస్తున్నారు.

ప్రధాని బెంగాల్ నుండి ఫిబ్రవరి 9వ తేదీనాడు తిరిగి వచ్చిన తర్వాత తెలంగాణా సమస్యపై శ్రద్ధవహించి కేంద్రీకరించి పరిష్కారం కనిపెడతారు.

ప్రాంతీయ సంఘానికి స్వతంత్రాధికార ప్రతిపత్తివంటిది ఇచ్చినట్లయితే తెలంగాణా ప్రజలకోర్కె చాలావరకు తీరినట్టవుతుందని ఆయన అన్నారు.

శ్రీ చొక్కారావు నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్ జీవన్ రామ్‌ను, పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్‌ను కలుసుకున్నారు

వీరితో చర్చలలో శ్రీ చొక్కారావు కేంద్రం ఇప్పుడు రూపొందించిన పథకం తెలంగాణావారికి పూర్తి సంతృప్తినిచ్చే విధంగాలేదని చెప్పారు. ప్రధానికి సమర్పించిన పత్రంలో కూడా శ్రీ చొక్కారావు ఆమాటే వ్రాశారు.

తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగుల నియామకం, బడ్జెట్, ప్లానింగ్ ప్రాంతీయ సంఘం పరిధిలోకి తేవాలనీ, సంఘ సిఫార్సులు తప్పనిసరిగా అమలు పరిచవలసినవిగా చేయాలని ఆయన కోరారు.

ఇప్పటికీ ప్రచురితం కాకుండాఉన్న భార్గవ కమిటీ సిఫార్సులు కొన్నింటి పట్ల ఆయన సందేహం వ్యక్తపరిచారు.

సంజీవయ్య సందేశం

తెలంగాణా కాంగ్రెస్‌వాదులు తొందరపడి ప్రతిపక్షంలో కూర్చోరాదని శ్రీ సంజీవయ్య శ్రీ వి.బి.రాజు ద్వారా తెలంగాణా కాంగ్రెస్ నాయకులకు ఒక సందేశం పంపారు.

ఈసందేశంపై వారు ఇంకానిర్ణయం తీసుకోవలసి ఉన్నది. నేటి రాత్రితెలంగాణా కాంగ్రెస్ నాయకులు డిన్నర్ సమావేశం ఒకటి ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశం పార్టీ నాయకులను ఎన్నుకోడానికి ఉద్దేశించినది.

శ్రీ సంజీవయ్య సందేశం కాలం మీరిపోయిన తర్వాత వచ్చినదని, నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేనిదే చర్చల వల్ల ప్రయోజనం ఉండదని వారు అభి

(మిగతా 2వ పేజీలో)

'చలో అసెంబ్లీ' ఊరేగింపులకు పోలీసు అనుమతి

హైదరాబాదు, ఫిబ్రవరి 5

ఈనెల 7వ తేదీనాటి "చలో అసెంబ్లీ" కార్యక్రమ సందర్భంగా పరిమితమైన ఊరేగింపులుతీయడానికి పోలీసులు 144వ సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ అనుమతి ఇచ్చారని, అందుచేత తొలుత అనుకున్నట్లు వాడల వారీగా కాక క్రింద్రివిధంగా ఊరేగింపులుజరుగుతాయని టి.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ ప్రకటించారు.

సికిందరాబాద్‌లోని వారు గాంధీ ప్రతిమోర్జులలో టైబిల్ హౌస్ వద్దప్రోగ్ అక్కడినుండి బస్సీర్ బాగ్ లోని ఫూల్ బాగ్‌కు చేరుకోవాలి. ఖైరతాబాద్, సనత్ నగర్ ప్రాంతాలవారు హుసేన్ సాగర్ టాంక్ బండ్ వద్ద ఊరేగింపులో కలవాలి. ఈసామియాబజార్, సుల్తాన్ బజార్, సుష్మీరాబాద్ ప్రాంతాలవారు పై ఎం.సి.ఎ. చౌరస్తాలోప్రోగై కింగ్ కోఠి, అల్ సెయింట్స్ విధిగుండా నిజామ్‌కాలేజీ ముందునుండి బస్సీర్ బాగ్ చేరుకోవాలి.

నగరంలోని ఇతరి ప్రాంతాలవారు హైదరాబాద్ నేట్ బ్యాంక్ వద్ద ప్రధానమైన ఊరేగింపులో చేరాలి.

సమావేశం సాయంత్రం 3-30 గంటలకు, అక్కడి ఊరేగింపులు ఫూల్ బాగ్ చేరేవిధంగా అందరూ యిత్నించాలనీ, అక్కడ

(మిగతా 2వ పేజీలో)

రేపే విధాన సభ బడ్జెట్ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 5

రాష్ట్రవిధాన సభ సమావేశమవడానికి ఇక రెండురోజులు ఉన్నదనగా నేడు రాజధాని రాజకీయ వర్గాలలో హడావిడి కానవస్తున్నది.

కాంగ్రెస్‌లో చీలిక వచ్చిన తర్వాత విధానసభ సమావేశం జరుగడం ఇదే మొదటిసారి గనుక పాత కాంగ్రెస్‌కు విధేయులైనవారు, టి.పి.సి.సి సభ్యులు శ్రీ బ్రహ్మానంద రెడ్డికి తమ మద్దతును ఉపసంహరించిన కారణంగా పరిణామాలు ఎలా ఉంటాయి అని ఊహాగానాలు సాగుతున్నాయి. అయితే ప్రస్తుతానికి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ప్రమాదమేమీ కనిపించడంలేదు.

మొత్తం 288 మంది సభ్యులు కల సభలో కాంగ్రెస్ సంఖ్యాబలం 202. ఇందులోనుండి 28 మంది తెలంగాణా ప్రాంతంవారు నిష్క్రమిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో నిజలింగప్ప కాంగ్రెస్‌ను బలపరిచేవారి సంఖ్య 30 వరకు ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఇదే జరిగితే శ్రీ బ్రహ్మానంద రెడ్డి నాయకత్వానికి చిక్కులు ఏర్పడవచ్చు. రేపు శ్రీ సంజీవరెడ్డి సభానికి వస్తున్నారు. తమ అనుయాయులతో వచ్చే నాలుగైదు రోజులలో ఆయిన భవిష్యత్ కార్యక్రమాన్ని చర్చిస్తారు.

ఫిబ్రవరి 7వ తేదీ సాయంకాలం 4 గంటలకు ఉభయసభల సమావేశంలో గవర్నర్ ప్రసంగంతో శాసనసభలు ప్రారంభమవుతాయి. 12వ తేదీనాడు మధ్యాహ్నం 12 గంటలకు ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర్ రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

చెడ్డీలు, బనీన్లుమాత్రం ధరించి ప్రదర్శన

చండీగఢ్, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన ఉద్యోగులు 51 మంది నేడు చెడ్డీలు, బనీన్లుమాత్రమేధరించి సెక్రటేరియట్‌కు వచ్చారు. వేతనాలు హెచ్చించాలన్న కోర్కెను పాలకవర్గం అంగీకరించనందున తమ నిరసనను వారు ఈవిధంగా తెలియపరిచారు.

బన్సీలాల్ రాజీనామా ఇవ్వాలని హర్యానా దళ్ తీర్మానం

చండీగఢ్, ఫిబ్రవరి 5 (పి. టి. ఐ)

చండీగఢ్ సమస్యపై హర్యానా ప్రజలకు 'విద్రోహం చేసినందుకు' బన్సీలాల్ మంత్రి వర్గం రాజీనామా చేయాలని హర్యానా సంయుక్త విధాయక్ దళ్ కోరినది. ఇటీవలి పోలీసు కాల్పులపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని కూడా కోరినది.

కేంద్ర నిర్ణయంపై కాలీదళ్ హర్షం

చండీగఢ్, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

చండీగఢ్‌పై కేంద్ర నిర్ణయంపట్ల అకాలీదళ్ లెజిస్లేచర్ పార్టీ హర్షం ప్రకటించినది. ఈ నిర్ణయాన్ని వెంటనే అమలులో పెట్టవలసినదని అభిప్రాయపడినది.

ఫాజిల్కాను హర్యానాకు ఇవ్వడానికి పార్టీ వ్యతిరేకించినది.

కొత్త కాంగ్రెస్‌కాదు, నిజమైన కాంగ్రెస్

కలకత్తా, ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

నిజమైన కాంగ్రెస్ తిమదేనని, నూతన జీవం పోసుకొని, నూతన శక్తితో పనిచేస్తున్నదని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అన్నారు.

తమ కాంగ్రెస్‌ను పత్రికలవారు 'కొత్త కాంగ్రెస్' అని సంబోధించడం తమకు ఆమె అభ్యంతరం చెప్పారు

నగర బ్యాంకునుండి 13 వేల గల్లంతు

హైదరాబాద్, ఫిబ్రవరి (యుఎన్ఐ)

నగరంలోని నేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నేడు ఒక క్యాషరీ పత్రికను తాలూకు 13 వేల రూపాయలు గల్లంతైనాయి.

ఆవరోడు డబ్బు కేషియర్ కు ఇచ్చానంటారు కాని అధికారులు తనిఖీ చేయగా కేషియర్ వద్ద అడబ్బు లేదు. అది వర్తమానవద్ద ఉండగానే ఎవరో కొట్టేసి ఉంటారని భావిస్తున్నారు.

ప్రభుత్వోద్యోగులు రాజ్యాంగ లక్ష్యాలకు బద్ధులై ఉండాలి

కలకత్తాలో ఇంజనీర్ల సంస్థ స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ ప్రధాని ఇందిర ఉద్బోధ

కలకత్తా, ఫిబ్రవరి 5 (యు.ఎన్ ఐ)

ప్రభుత్వోద్యోగులు రాజ్యాంగ లక్ష్యాలకు బద్ధులై కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఇక్కడ అన్నారు.

ఇంజనీర్ల సంస్థ స్వర్ణోత్సవాలను ప్రారంభించిన సందర్భంలో శ్రీమతి ఇందిరా గాంధీ పైవిధంగా అన్నారు.

రాజ్యాంగ లక్ష్యబద్ధులైన ఉద్యోగుల అవసరం ఉన్నదని తాను ఇటీవల చేసినమనవిని కొందరు నిర్భాగ్యాలు చెప్పి, తన విధానాలను సమర్థించవలసిందిగా తాను అధికారులను కోరుతున్నట్లు వ్యాఖ్యానాలు చేసారని ఆమె అన్నారు.

ప్రభుత్వోద్యోగులు రాజ్యాంగ లక్ష్యాలకు బద్ధులై ఉండాలే గాని అడుగులకు మడుగులొత్తే ఉద్యోగులు గాని ఉండాలని కోరడంలేదనీ, పార్లమెంటు ఆమోదించిన ప్రభుత్వ లక్ష్యాలకు బద్ధులైన ఉద్యోగులు కావాలన్నదే మాత్రమే తన అభిమతమని ప్రధాని వివరించారు.

తాము అమలుపరిచే కార్యక్రమంలో ప్రభుత్వోద్యోగులకు అచంచలవిశ్వాసం ఉండాలని చెబుతూ, ప్రభుత్వ యాజమాన్యం క్రింది పరిశ్రమల నిర్వహణ సిద్ధాంతంతో ఏకీభవించినట్లే వారిని ప్రభుత్వ సంస్థలనుఅధిపతులుగా నియోగించరాదని ఆమె అన్నారు. అభివృద్ధి కృషికి మనం అందరం బద్ధులమై ఆ కృషితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండాలని చెప్పారు.

ఇంజనీర్లకు హామీ

ఇంజనీర్లకు ఇతోధికావకాశాలు కల్పించడమే తన ప్రభుత్వ విధానమని ప్రధాని హామీ ఇచ్చారు.

ఇంజనీర్ల సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. గుప్తా తమసంస్థ ఆశయాలను వివరిస్తూ, జాతీయాభివృద్ధి కృషిలో ఇంజనీర్ల ప్రముఖపాత్రి దృష్టితో వారికి సముచిత గౌరవాన్నిస్తూ వారినివిశ్వసనీయులుగా అధికారులు పరిగణించాలని కోరారు.

మనదేశంలో కన్సల్టింగ్ ఇంజనీర్లు వివిధ రంగాలలో నైపుణ్యం సంపాదించారని పేర్కొంటూ, విదేశీసహకారానికై యిత్నించేముందు భారతీయ ఇంజనీర్లు సలహాలు అడగాలని అన్నారు.

అధ్యక్షుడు పేర్కొన్న అభిప్రాయాలను శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తూ నిర్వహణ, వాటిలో విపరీతంగా ఇంజనీర్లకు ఇతోధిక అధికారాలు కల్పించడమే తన ప్రభుత్వ విధానమని అన్నారు. ప్రభుత్వరంగం పరిధులు అధికారులు ఇంకా నియమించబడాలని, ఆ పరిశ్రమలలో నైపుణ్యంగలవారిని ఎంపిక చేయడానికి బదిలీలతోగాక ప్రమోషన్లు ఇవ్వగలమని అన్నారు.

ప్రభుత్వ రంగంలోగాని ప్రయివేటు రంగంలోగాని పారిశ్రామిక సంస్థను నిర్వహించడమన్నది కేవలం ఇంజనీరింగ్ విషయాలకే పరిమితమైన వ్యవహారం కాదనీ, నిర్వహణ విభాగం చాలా కీలకమైన అంశమనీ, దానికి ఆర్థిక రాజకీయ పరిస్థితుల పరిజ్ఞానం, స్వయంగా నిర్ణయాలు తీసుకోవలసిన శక్తి సమర్థవంతమని అన్నారు.

యువకులైన ఇంజనీర్లు నిర్వహణపద్ధతులలో ప్రత్యేక శిక్షణతోగాని నిపుణులుగాను, ఆర్థిక, రాజకీయ పరిస్థితులనుఅవగాహన చేసుకోలవారుగాను తయారయ్యేట్లు ఇంజనీర్లసంస్థ శ్రద్ధవహించాలని ఆమె సూచించారు.

సంస్థల నిర్వహణలోఇతోధిక బాధ్యతలను ఇంజనీర్లకు అప్పగించడానికి తగిన అనుకూల వాతావరణాన్ని సృష్టించ

(మిగతా 2వ పేజీలో)

ప్రధానితో బాసు చర్చలు

కలకత్తా, ఫిబ్రవరి 5 (యు.ఎన్.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసుతో అరగంట సేపు చర్చలు జరిపారు.

ఉభయ కాంగ్రెస్‌లతో తెగతెంపులు

టి.పి.సి.సి. సర్వసభ్య సమావేశం నిరయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 5

తెలంగాణా ప్రదేశ్ కమిటీ సర్వసభ్యసమావేశం నేడిక్కడ జరిగినప్పుడు తెలంగాణా ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ వాదులందరూ ఈ పార్టీలో చేరాలని కోరుతూ ఒకటి, తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఆయా ప్రభుత్వాలకు మద్దతును ఉపసంహరించి ప్రతిపక్షంలో కూర్చోవాలని మరొకటి రెండు తీర్మానాలు ఆమోదించినది.

సమావేశానికి శ్రీ కొండాలక్ష్మణ్ అధ్యక్షత వహించారు. గడచిన సమావేశం తర్వాత జరిగిన సంఘటనలను ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్టీలో చీలిక వచ్చిన తర్వాత ఏర్పడిన రెండు కాంగ్రెస్ పార్టీలలో ఏదీకూడా తెలంగాణా కోర్కెపట్ల సానుభూతిని చూపడంలేదు గనుక తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వారు ఆ రెంటితో దేనితో నూ సంబంధాలు పెట్టుకోక స్వతంత్రంగా వ్యవహరించాలని, మున్ముందు పరిస్థితిలో ఏమైనామార్పులు వస్తే అప్పుడు ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవచ్చునని మొదటితీర్మానం పేర్కొన్నది.

మొదట రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే మద్దతును ఉపసంహరించాలని తీర్మానంలో ఉన్నది. కాని శ్రీ పాల్వాయి గోవర్ధనరెడ్డి పార్లమెంట్ సభ్యులు కూడా ప్రతిపక్షంలో కూర్చోవాలని సవరణ ప్రతిపాదించారు. దానిని ఆమోదించారు. మున్ముందు పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు తగినఆదేశాలివ్వడానికికూడా సమావేశం టి.పి.సి.సి కార్యవర్గానికి అధికారమిచ్చినది.

ప్రత్యేక రాష్ట్రాన్నో లేక జనవాక్య నేకరణనో బలపరుస్తున్న కాంగ్రెస్ శాసనసభ్యులు 28 మంది ఉన్నారని, మరో 14 మంది ప్రతిపక్ష శాసనసభ్యులు కూడా వారితో ఉన్నారని టి.పి.సి.సి. ప్రతినిధి ఒకరు తెలిపారు. 28 మంది కాంగ్రెస్ శాసనసభ్యుల పేర్లు ఇవి: శ్రీయుతులు ఎస్. రామచంద్రారెడ్డి, సంతోష్ చక్రవర్తి, నరసింహరామయ్య, శ్రీమతి ఎస్. విమలాదేవి (కరీంనగర్), శ్రీ యతులు పోల్సాని నర్సింగరావు, కె. లక్ష్మీనరసింహారావు, బి. లక్ష్మీకాంతారావు, (కరీంనగర్) శ్రీయుతులు వి.బి. రాజు, జగన్నాథరావు, గజ్వేల్ పైదయ్య, శివరావు షెట్కార్, ఎం. బాగారెడ్డి, శ్రీమతి రెడ్డి రత్నమ్మ (మెదక్) శ్రీ కె. రాజమల్లు (ఆదిలాబాద్), శ్రీయుతులు జి. రాజారాం, శ్రీ నివాసరావు (నిజామాబాద్), శ్రీయుతులు కొండాలక్ష్మణ్, పాల్వాయి గోవర్ధనరెడ్డి, టి. కృష్ణారెడ్డి, (నల్లగొండ) డాక్టర్ నాన్న, కె. అచ్యుతరెడ్డి, శ్రీమతి కుముదినీదేవి, శ్రీ సోమభూపాల్ (మహబూబ్‌నగర్) శ్రీమతి సుమిత్రాదేవి, శ్రీ మానిక్ రావు (హైదరాబాద్ జిల్లా) శ్రీయుతులు టి. అంజయ్య, ఎం.ఎం. హాషిమ్, కె. యస్. నారాయణ (జంటనగరాలు)

భారత-చైనా కలహం వల్ల "ఇరకాటం"

నేపాల్ విదేశాంగమంత్రి ఖన్నాల్ ప్రకటన

ఖాట్మాండు, ఫిబ్రవరి 5 (యు.ఎన్.ఐ)

భారత-చైనాల మధ్య ఉద్రిక్తపరిస్థితి వల్ల నేపాల్‌కు "ఇరకాటం"గా ఉందని నేపాల్ విదేశాంగమంత్రి యాదునాథ్ ఖన్నాల్ రామ్‌పూర్‌లో పంచాయతీ సదస్సులో ప్రసంగిస్తూ చెప్పారు.

నేపాల్‌కు భారత, చైనాలలో ఏ దేశంపట్ల వ్యతిరేకతి లేదనీ, ఇరుదేశాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ఉద్దేశం కూడా లేదని శ్రీ ఖన్నాల్ చెప్పారని నేపాల్ వార్తాసంస్థ ప్రకటించినది. భారత-చైనాల మధ్య ఉత్పన్నమైన విభేదాలపై నేపాల్ నిష్పాక్షికంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చినదని ఆయన అన్నారు.

తెలంగాణా ఉద్యోగుల ఫిర్యాదుల పరిశీలనకు ఉన్నతాధికార కమిటీ

హైదరాబాదు, ఫిబ్రవరి 5 (పి. టి. ఐ)

తెలంగాణా ప్రాంతానికి చెందిన నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల ఫిర్యాదులను పరిశీలించి, ప్రతి కేసులో ప్రభుత్వం తీసుకోదగు చర్యను సిఫార్సు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉన్నతాధికార కమిటీని నియమించినది.

ఈకమిటీకి అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బాజిరుల్లా అధ్యక్షుడుగా ఉంటారు. రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎక్బాల్ చంద్, రెవెన్యూశాఖలో ప్రభుత్వానికి ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న శ్రీ సి. ఆర్. కృష్ణస్వామి రావుసాహెబ్ సభ్యులుగా ఉంటారు.

ఈ కమిటీని గత సంవత్సరం ఆగస్టు నెలలో ప్రాంతీయ కమిటీ చేసిన సూచన ననుసరించి నియమించారు.

ఏ పదవులు ఏ పదవులకు సమానమనేది నిర్ణయించడంలో కాని, నియామకాలలో ప్రత్యేకి నిబంధనల గురించి కాని, ఉమ్మడి సీనియారిటి తయారు చేయడంలో కాని, ప్రమోషన్లు ఇతరి ఉద్యోగ నియామాల విషయంలో కాని జరిగిన అన్ని అన్యాయాలపైన ఈ కమిటీకి పరిశీలన జరపడానికి అధికారం ఇచ్చారు.

అయితే ఇదివరికే రూపొందించిన ఉమ్మడి సీనియారిటీ జాబితాలో అవకతవకల ఫిర్యాదులపై పరిశీలన జరిపే అధికారం ఈ కమిటీకి ఉండదు. ఈ ఫిర్యాదులను పరిశీలించడానికి చట్టబద్ధమైన సలహా సంఘాలు ఉండనే ఉన్నాయి.

వ్యవసాయ సంపద పన్ను నిబంధనలు

ఏప్రిల్ నుండి అమలుకై ఆర్థిక మంత్రిత్వశాఖ సన్నాహక చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (యు.ఎన్ఐ)

సంపదపన్ను చట్టంలో వివాదాస్పదమైన వ్యవసాయ సంపదపై పన్ను విధింపునకు సంబంధించిననిబంధనల అమలుకు ఆర్థికమంత్రిత్వశాఖ సన్నాహాలు ప్రారంభించినది.

ఈ నిబంధనలు వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుండి అమలులోకి వస్తాయి.

వ్యవసాయ భూములవిలువ అంచనా కట్టడానికై ప్రత్యేకాధికారులను నియమించడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది. ఆదాయం పన్ను శాఖకు చెందిన నలుగురు కమిషనర్లను ఈ కార్యానికి నియోగిస్తారని అనుకుంటున్నారు. వారికి తోడ్పడడానికై పది మంది అసిస్టెంటు కమిషనర్లు. సుమారు 150 మంది ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్లు ఉంటారు.

మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ 1969-70 సంవత్సరం బడ్జెటులో ప్రతిపాదించిన వ్యవసాయ సంపద పన్ను ద్వారా సాలీనా ఐదు కోట్ల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందని అంచనా.

పొరపాటునబాంబులు జారవిడిచిన అమెరికా విమానం

బాంకాక్, ఫిబ్రవరి 5 (ఎ. ఎఫ్. పి.)

అమెరికావారి భారీ బి-52 బాంబర్ విమానం నేడుపొరపాటున 108బాంబులను పడవేసినందున తూర్పు థాయిలాండ్‌లో మూడుఇళ్ళుధ్వంసమైనాయి. ఇద్దరు స్త్రీలు మరణించారు. ఈవిమానం ఉటాపావో స్థావరం నుండి బయలేరినది. ఎటు పోతున్నదీ తెలియదు. కాని సాధారణంగా వియత్నామ్‌పైబాంబులు వేయడానికి వెళ్ళే భారీఎనిమిది ఇంజన్ల విమానాలన్నీ ఈ స్థావరంనుండే బయలేరుతాయి. అదృష్టవశాత్తు ఆ ప్రాంతంలో జనసమ్మర్దం అంతగా లేదు.

ఫాయిల్ సంరక్షణ
అదనపు క్రొత్తదనానికి!



అల్యూమినియం ఫాయిల్ తో లోపల చుట్టబడిన తాజ్‌మహల్ సిగరెట్లు అదనపు క్రొత్తదనం ఇస్తాయి, అదనపు ధర లేకుండానే.

తాజ్ మహల్ సిగరెట్లు
నూటికి నూరు పాళ్లు స్వదేశీ సిగరెట్లు
గోల్డెన్ టొబాకో కం. ప్రైవేట్ లి., బొంబాయి-56 ■ భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT (TM)-963 TEL

పంచాంగం

శుక్రవారం-ఫిబ్రవరి 6

స్వస్తిశ్రీ చాంద్రమాన సౌమ్యనామ సంవత్సర పుష్య అమావాస్య మధ్యాహ్నం గం 12-43 నిల వరకు. తదుపరి మాఘ శుక్ల పాడ్యమి శ్రవణం మధ్యాహ్నం గం 12-13 నిల వరకు తర్వాత ధనిష్ఠ వర్జ్యం మధ్యాహ్నం గం. 3-44 నిల నుండి గం 5-08 నిల వరకు.

దిన మంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభము వరకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ క్రీడారంగ సంబంధి విషయములకూ గృహ వసతియందు మార్పులకూ బంధు మిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు సంబంధ విషయములకూ సంగీత, నాటక, చలన చిత్ర రంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, నూతనముగా నుండును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార, స్టాకులు, షేర్లధరి తెగ్గును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 6 ఫిబ్రవరి 1970

నినాద ప్రేమ - నిర్మాణ ప్రతిభ

అధికార కాంగ్రెస్ విభాగంలో కొందరు ఉగ్రవాదులున్నారని అందరకూ తెలుసును;- కొన్ని సమయాలలో ఉగ్రవాదం బహుశా అవసరం, అనివార్యం;- నేటి సమయం,- ఏవిధంగా అంచనా వేసినా, తీవ్ర సంస్కరణలు,- రాజ్యాధికారం అనే ఆయుధంద్వారా- ఆర్థికరంగాన్ని కూలంకషముగా మార్చేవి,- మేలుకన్న ఎక్కువ హాని కలిగిస్తాయి; 1929 లాహోరు కాంగ్రెస్ మహాసభల అధ్యక్షుడు శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ, సంపూర్ణ, సర్వతంత్ర, స్వతంత్ర సాధన కాంగ్రెస్ ధ్యేయమని ప్రకటించారు;- అది తీవ్రవాద ప్రకటన;- అంతపరకూ, "డొమీనియను స్టేటస్" ప్రతిపత్తి మనదేశానికి కావాలనే నినాదం తీవ్రమనుకున్న కాంగ్రెస్‌వారు, బాలగంగాధరతిలక్ మొదలినుండి ప్రబోధించిన "స్వరాజ్యము నా జన్మహక్కు" ప్రకటనలోని దూరదృష్టినీ, విలువనూ గ్రహించి, ధ్యేయాన్ని నవరించారు.

కాలం జీవవాహినివంటిది;- వాటి పరిస్థితులు విభిన్నమైనవి;- పరదాస్య నిమోచనకొరకు ఉద్యమాన్ని నడిపించి, త్యాగంచేయడానికి అవసరమైన ప్రతిభ, కౌశలం, స్వతంత్రం తరువాత అన్నిరంగాలలోనూ ప్రగతి సాధించడానికి అవశ్యమైన కృషిచాతుర్యం,- రెండూ ఒకటేనని, వ్యత్యాసంలేదనీ, భావించినందువలన, ఇరవై సంవత్సరాల తరువాత అన్నిరంగాలలోనూ బాధాకర సమస్యలను సృష్టించింది.

శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ, శ్రీ లాల్ బహాదుర్,- ప్రధాని పదవులను నిర్వహించిన ఇరవై సంవత్సరాల కాలంలో,- విధానాల దుష్పరిణామాలు తెరచాటున ఉండేవి;- పండిత నెహ్రూ చిరకాలం పరిపాలించారు;- ఆయన అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన మహానాయకుడు; దృక్పథం విశ్వజనీనమైనది;- శ్రీ లాల్‌బహాదుర్ దేశ ప్రధానిగా వ్యవహరించినకాలం అత్యంత స్వల్పమైనది.

ఉభయులూ మానవతావాదులు;- కాని ఉగ్రవాదులుమాత్రం కారు;- గీటురాయి ఆచరణగాని, ఉపన్యాసాలుకావు.

అడుగు తడబడిన పలితంగా అంకురించిన సమస్యలన్నీ యివాళ బృహదాకారం దాల్చాయి.

పురాణవ్యాధులకు చికిత్స అవసరంగాని, ఉన్నపాటున నిర్మూలించడం ఎంతటి రాజ్యతంత్ర ధురీణునికైనా అసాధ్యం.

అధికార కాంగ్రెస్ విభాగానికి చెందిన ఉగ్రవాదులు "ఉన్నపాటున" శస్త్రచికిత్స జరగాలంటున్నారు

సాధ్యమైతే సంతోషం;- సమస్యలు ఘనీభవించాయి;- ఆబాధ చాలదన్నట్లు, బెంగుళూరు కాంగ్రెస్‌సభల అవంతరం రాజకీయ రంగంలో అవకాశవాదం పెచ్చుమీరి సర్వత్రా అయోమయం ఏర్పడింది.

మనం ఎవరమో, ఎటు పయనిస్తున్నామో, తెలియడంలేదు.

ఉగ్రవాదుల భాష, వినాదాలు, విభ్రాంతికరంగా ఉన్నాయి;- విన్నటివరకూ కనీస విలువలను పాటించిన మాన్యులు అమాంతం గొంతుకమార్చారు;- వారి వివాదాలు కొన్నింటిని క్రోడీకరించడం ద్వారా అయోమయ స్వరూపాన్ని. రాజకీయ స్వప్రయోజన పంరంభాన్ని గ్రహించవచ్చును.

పేదరికం సంహారం

(1) సామ్యవాద సమాజాన్ని ఏర్పరచాలి- శుభం;- "పేదరికం నుండి వైదొలగాలి."- అమూల్యమైన హితవు,- హెచ్చరిక;- విరాడంబర జీవనాన్ని గడిపేవారు ఉంటారు; వారి సంఖ్య తక్కువైనా, ఇంకా కొందరు ఉన్నారు;- ఐతే, వేదనాభరితమైన బీదరికాన్ని పరించి, అదే సుఖం అని భావించేవారు ఉన్నారేమో ప్రభుత్వానికిమాత్రమే తెలియాలి;- పేదరికం నుండి వైదొలగాలని అందరకూ ఉంటుంది;- కాని, పంజరంనుండి స్వేచ్ఛ పొందడం ఎలాగ?

భూ సంస్కరణలు

భూ సంస్కరణల సమస్య ఇవాళ ఉదయించినదికాదు;- ఎన్ని ప్రయత్నాలు జరిగినా,- లేదా అమోఘకృషి ఫలితంగా చాలా ప్రగతి వచ్చిందని పాలకులు ఎంత ప్రచారం చేసినా, సాధించినఫలితం స్వల్పం.

ఒకానొక రాజకీయనాయకుడు,- తన జీవితంలో అమూల్యభాగాన్ని కాంగ్రెస్‌పార్టీకి అంకితం చేసిన త్యాగధనుడు ఇటీవల ఢిల్లీలో యిలా హెచ్చరించారు.

"ఒంపధమం అన్నిశేణుల నాయకులనూ సంస్కరించండయ్యా! మనుషులను సంస్కరించిన తరువాత భూములను సంస్కరించడం సులభం".

ఆయన హెచ్చరికలో ఆవేదనా, రాజకీయ స్వప్రయోజనాలకొరకు జరిగిన,- జరుగుతున్న,- కుప్రచారం యెడల వైముఖ్యం,- అన్నీ ఉన్నాయి.

ఔను;- ముందు మనిషిని,- అతని ప్రేరణలను, దుర్భర స్వార్థచింతననూ, ప్రాక్షాళితం చేయాలి;- అది ఎవరికిసాధ్యం?- కావున భూస్వామ్యాన్ని నవరించడానికి ఎన్ని శాసనాలను ప్రయోగించినా,- నిరుపయోగం.

అందరకూ వినుగుజనించిన పై సమస్య పరిశీలన అనవసరం.

"ప్రాథమిక—హక్కులు"

మనిషికి కొన్ని ప్రాథమికమైన హక్కులు ఉన్నాయని మన రాజ్యాంగాన్ని రచించిన మేధావులు భావించారు;- వాటిని రాజ్యాంగంలో పొందుపరచారు.

ప్రాథమికమైన హక్కులలో "ఆస్తి" హక్కు ఒకటి;- ఇవాళ అధికారవిభాగం కాంగ్రెస్‌లోని ఉగ్రవాదులు "ప్రాథమిక-హక్కుల" అధ్యాయాన్ని నవరించి, "ఆస్తి-హక్కు"ను తీసివేయాలంటున్నారు.

ఆస్తి అనగా ఏమిటి?- పరిమైన, నిర్వచనం లేదు;- పండినా, ఎండినా, పొలం ఆస్తి;- తోటలూ, నివాసగృహాలూ, మొదలైనవి ఆస్తి;- పట్టణాలందు, నగరాలందు, ఉన్న పరిశ్రమల యంత్రాలు, గృహాలు, మోటారుకారువంటి వాహనాలు,- ఆస్తి.

స్వామ్యాన్నీ, నగరాల ఆస్తినీ పరిమితం చేయాలని ఉగ్రవాదులు నినదిస్తున్నారు.

కాంగ్రెస్ దశసూత్ర ప్రణాళికలో మేఘశకలంవంటి చిన్న వివరణ ఉంది.

"అయా వ్యక్తుల అవసరాలను అనుసరించి,- కావలసిన చరాస్తిని అస్తిగా పరిగణించరాదు.

-అనగా, ఇరవైవేల రూపాయిలు ఖరీదైన మోటారుకారు "ఆస్తి"కాదు; అవసరం, అవశ్య సౌకర్యం, వాటికి నిర్వచనంలేదు. నలభై, యాభై,- వేల రూపాయిల విలువగల మోటారుకారు "ఆస్తి" కాదు- అందులో నగంఖరీదు రాని భూములకు పరిమితి విధించాలి.

ఇదొకరకం సోషలిజము;- ఎవరూ కాదనలేరు;- విచిత్రంకాదా? ఉగ్రవాదులకు కావలసిన దేమిటో తెలియదు.

సర్వమూ రాజకీయం;- ప్రధాని శ్రీమతి గాంధీ ఉత్తరప్రదేశ్‌లో చంద్రభానుగుప్తా గారి ప్రభుత్వాన్ని కూల్చివేసి తన వర్గంవారికి అధికారం లభించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బీహారు రాష్ట్రంలోసైతం అధికారకాంగ్రెస్ వారు అధికారాన్ని స్వీకరించాలి.

రెండు ప్రయత్నాలూ విజయవంతమైతే, "మధ్యాంతర ఎన్నికలు" జరగడానికి అవకాశం ఉందని ఢిల్లీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు; కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా మినహా తక్కిన ప్రాంతం, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర,- ఇవాళ ప్రధానివర్గాన్ని బలపరుస్తున్నవి;- ఉత్తరప్రదేశ్, బీహార్, రాష్ట్రాల భవితవ్యం తేలాలి. గాలి అనుకూలంగా ఉంది;- 1972 నాటికి ఎటువంటి మార్పులు వస్తాయో తెలియదు

ప్రతి రాష్ట్రంలోనూ చీలికలు;- ముఖ్యమంత్రులు- తనకు అనుకూలంగా ఉన్నవారుసైతం- బలపడరాదు. అది రాజకీయ వ్యూహం;- సర్వత్రా "మైనారిటీ"వర్గాలను కూడదీయాలి. అందరూ "మైనారిటీ" వర్గాలైనవాడు, దేశంలో "మెజారిటీ" అనేవారు ఎవరూ ఉండరు.

ఇన్ని సుడిగుండాల నడుమ, తీవ్రవాదులు అమాంతం సోషలిజము కావాలంటున్నారు; "ప్రాథమిక-హక్కుల"ను కుదించాలని నినదిస్తున్నారు;- ఇది సోషలిజముకాదు;- ప్రాథమికమైన హక్కులు చాలా హరించాయి;- తీసివేసినవాటి జాబితాకన్న, అసలు ప్రాథమిక హక్కులనేవి ఉన్నాయో లేదో,- ఉంటే అవి ఏమిటో, వివరిస్తే చాలును.

మెజారిటీ వోటుతో రాజకీయ తీర్మానానికి పి. ఎస్. పి. ఆమోదం

బరోడా, ఫిబ్రవరి 5 (యుఎన్ఐ)

అధికార కాంగ్రెస్‌తో సహకారం గురించి చర్చలు జరిపడానికి సమ్మతిని ప్రకటిస్తున్న రాజకీయ తీర్మానాన్ని ప్రజాసోషలిస్టుపార్టీ డెలిగేట్లసభ ఏకగ్రీవంగా ఆమోదించలేక పోయినది. మెజారిటీ వోటుతో తీర్మానాన్ని ఆమోదించినప్పటికీ శ్రీ హెచ్.వి. కామత్ తో సహా ఒకవర్గాన్ని జాతీయ కార్యవర్గం బహిష్కరించలేకపోయినది.

తీర్మానంలో "అధికార కాంగ్రెస్, ఇతర పార్టీలు" అన్న మాటలుఉన్నందున, ప్రతిపక్ష కాంగ్రెస్‌తో కూడా చర్చలు జరిపడానికి వీలు ఏర్పడుతున్నదని కొందరు కార్యవర్గ సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు.

కాని చర్చలు సమాధానమిస్తున్నప్పుడు శ్రీ ఎస్. ఎన్ ద్వివేది ఆధ్వర్యంలో నిరసనకు శకులతో వెలిసిపోయిన ప్రతిపక్ష కాంగ్రెస్‌తో తమపార్టీ సంప్రదింపులు జరిపే ప్రసక్తే లేదనిఅన్నారు

తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని శ్రీ గోరె కోరినా వోటింగ్ తప్పలేదు

శ్రీ గోరెను మరోపర్యాయం అధ్యక్షుడుగా ఉండడానికి పార్టీలోని ముఖ్యులైన పలువురు సభ్యులు ఒప్పించారు.

తెలంగాణా సమస్య

(1వ పేజీ తరువాయి)

ప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది

ఒకవేళ వారు చివరకు ఢిల్లీ వెళ్ళడానికి అంగీకరించడమే జరిగితే ప్రధానితో ఈనెల 11 నాడు కాని 12 నాడు కాని వారి సమావేశం ఏర్పాటు అవచ్చు రాష్ట్ర విధానసభ సమావేశాలు మాత్రం 7 నుండే ప్రారంభమవుతున్నాయి.

11 మంది శాసన సభ్యుల ఖండన

ప్రధానితో చర్చలలో తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ జె. వెంకట్రావుచేసిన ప్రాంతీయ స్వతంత్రాధికార ప్రతిపత్తి ప్రతిపాదనను 11 మంది శాసనసభ్యులు నేడు హైదరాబాద్‌లో ఖండించారు.

ప్రధానమంత్రి నిన్ననే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డినికూడా పిలిపించి ఆయనతో సంప్రదించాలని యత్నించారుకాని ముఖ్యమంత్రికి వేరే కార్యక్రమాలు ఉన్నందున వీలు కలుగలేదు.

కాంగ్రెస్‌లో ఏపక్షానికీ పి. ఎస్. పి. మద్దతు ఇవ్వరాదు

మహదేవ్‌సింగ్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

కాంగ్రెస్‌లోని ఇరుపక్షాలను తమ బలాబలాలు తేల్చుకొనివ్వాలని, ఇందులో ఒకటి మరొకదానికి ఓడించేందుకు సహాయపడరాదని హింద్ మజ్దూర్ సభ నాయకుడు శ్రీ బి.ఎస్. మహదేవ్‌సింగ్ ప్రజాసోషలిస్టుపార్టీకి విజ్ఞప్తి చేసారు.

బరోడా మహాసభలో పి.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ ఎన్.జి.గోరె తీర్మానంలో దేశరాజకీయ పరిస్థితినిచక్కగా విశదీకరించారనీ, ఉభయ కాంగ్రెస్ పక్షాలను గురించి ఆయన అంచనా ఎంతో సరియైనదని శ్రీ మహదేవ్‌సింగ్ అన్నారు. అయితే అధికారపక్ష కాంగ్రెస్‌తో సహకారం కొరకు సమాలోచనలు జరిపాలన్న నిర్ణయం మాత్రం వారి వైఖరికి విరుద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఉభయ కాంగ్రెస్ పక్షాలు సోషలిజం పట్ల తమ విశ్వాసాన్ని రుజువుపరుచుకోవాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌ను ప్రస్తావించి అందులో అభివృద్ధి నిరోధకులు, అధిక సంఖ్యలోను అభ్యుదయ వాదులు తక్కువ సంఖ్యలోను ఉన్నారని శ్రీ మహదేవ్‌సింగ్ అన్నారు. దేశంమొత్తం మీద కాంగ్రెస్ పరిస్థితి ఇదేనని ఆయనన్నారు.

ఎస్.ఎస్.పి. విషయాన్నిప్రస్తావించి అందులో లోహియావాదిని ఆశయాలు నశించి పోయాయని ప్రస్తుతం దాని నాయకులు అవకాశవాదులుగా తయారయ్యారని ఆయన అన్నారు.

పి.ఎస్.పి. ఆమార్గాన పడదనిఆయిన ఆశాభావం వెలిబుచ్చారు

ఉస్మానియా సెనేట్ ఎన్నికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్‌కు జరిగిన ఎన్నికలలో ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నిలబెట్టిన పది మంది అభ్యర్థులూ గెలిచారు. వారి పేర్లు డాక్టర్ ఎస్. ఎ. మన్నాన్, శ్రీ నరోత్తమరెడ్డి, ఎస్. ప్రేమ్‌జీ, నామదేవ్, అస్గర్ మహమ్మద్, ఆనందరావుతోట, శ్రీధర్‌స్వామి, పి. సుదర్శనరెడ్డి, వెంకటరావు, శ్యామసుందర్.

బెంగాల్ ప్రభుత్వం ఎంతోకాలం కొనసాగజాలదు

విధానసభలోఅజయ్ ముఖర్జీ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతి "అనారికి, కీరాతికి" ప్రభుత్వం ఎంతో కాలం కొనసాగజాలదని, ఎటి పరిస్థితులలోను ఐదేళ్ళపాటు కొనసాగదని రాష్ట్ర విధాన సభలో ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ నేడు ప్రకటించారు.

సభలో గవర్నర్ ప్రసంగంపైచర్చకు సమాధానమిస్తున్నప్పుడు ఆయన ఈ విధంగా అన్నారు రాష్ట్రంలో పరిస్థితి ఎంత సహేతుకమైనదిగా తియ్యాలి పడంటే ముఖ్యమంత్రిగాఉన్న నేనే ఏమీచేయలేని స్థితికి వచ్చానని శ్రీ ముఖర్జీ అన్నారు మరి ఎందుకు పదవి వదలడంలేదని ఎవరైనా అడగవచ్చు. ఈ మంత్రి పర్యంలో మార్పులు తేవడానికి, లేదా దాన్ని రూపుమాపడానికి యత్నిస్తున్నానన్నదే నా సమాధానం

శ్రీ ముఖర్జీ 30 నిమిషాలు మాట్లాడారు. ఈ అరగంటలో అనేకసార్లు ఆయన మాటల పట్ల మార్క్సిస్టులు మినహా తక్కిన వారింతా కరతాళధ్వనులు చేశారు.

నగరంలోనేడు

సాయంత్రం 6-30 గంటలకు రవీంద్ర భారతిలో వినోదినీ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యాన సుమతి కౌశల్ నృత్య ప్రదర్శన జరుగుతుంది.

రాజస్థాన్ ఎడారిలో పదివేల ఎకరాల సాగుకు సంకల్పం

జైపూర్, ఫిబ్రవరి 5 (పి టి.ఐ)

రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంతంలో పదివేల ఎకరాల భూమిని గాస్త్ర వాణిజ్య పరిశ్రమల మండలి అధ్వర్యాన సాగుచేయనున్నట్లు కార్యదర్శి శ్రీ కె. యల్. జైన్ తెలిపారు.

జైసల్మీర్ ఎడారి జిల్లాలోని ఈ భూమి సాగుకు గొట్టపు బావులద్వారా నీటిని వినియోగానికి తీసుకురాగలరని ఆయన అన్నారు.

గాస్త్రంలో కరువు, వరద బాధితుల సహాయార్థం, మత సంబంధమైన జాతీయులు ఆరోగ్య సౌకర్యాల నిమిత్తం, శిథిలావస్థలోనున్న మతసంబంధమైన కట్టడాల పునర్నిర్మాణానికి, విద్యార్థుల స్కాలర్ షిప్పులకు, పరిశ్రమల విషయంలో పరిశోధన జరిపే వారికొరకు దానిపై వచ్చే ఆదాయాన్ని ఖర్చు చేస్తామని ఆయన తెలిపారు.

సంజాయిషీ నోటీసుపై కార్పొరేషన్ చర్చకు తేదీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 5

తెలంగాణా ఉద్యమం సందర్భంగా ప్రాణాలు కోల్పోయినవారికి స్మారక చిహ్నాలు నెలకొల్పాలన్న నిర్ణయంపై కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన సంజాయిషీ నోటీసుపై కార్పొరేషన్ బహుశా ఫిబ్రవరి 16వ తేదీనాడు చర్చ జరుపుతుంది.

పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ సెక్రటరీ నారాయణమూర్తి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

రాష్ట్రప్రభుత్వప్లానింగ్-పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ వి. నారాయణమూర్తి స్వల్ప అస్వస్థత అనంతరం గాంధీ ఆస్పత్రిలో నేటి ఉదయం మరణించారు. ఆయనవయస్సు 45 సంవత్సరాలు.

ఐ. ఎ. ఎస్. కేడర్‌కు చెందిన శ్రీ నారాయణమూర్తి డిప్యూటీ సెక్రటరీ కావడానికి ముందు నల్లగొండజిల్లా కలెక్టరుగా పనిచేసారు.

శ్వాసకోశ సంబంధమైన వ్యాధికి చికిత్సకోసం ఆయనను కొద్దిరోజులక్రితం ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ నారాయణమూర్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు

ముఖ్యమంత్రిఆస్తులపై దర్యాప్తునకు యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 5

అహమదాబాద్ కాంగ్రెస్ మహాసభలలో నిర్ణయించిన విధానాలు, కార్యక్రమాలకు ఆంధ్ర యువజన కాంగ్రెస్ ద్వివేది సమావేశం పూర్తి మద్దతు ప్రకటించిన.

యువజన కాంగ్రెస్ రెండు రోజుల సమావేశాలు నేడు కిక్కిడ సమాప్తమైనది.

సమావేశం ప్రతిపక్ష కాంగ్రెస్‌లో సంపూర్ణ విశ్వాసం ప్రకటించింది.

సమావేశానికి శ్రీ నాదెండ్ల భాస్కరరావు అధ్యక్షత వహించారు. సత్యత్రయం, రాష్ట్ర ఉడ్ హౌస్ కమిటీ, యువజన కాంగ్రెస్ జిల్లాకమిటీల సభ్యుల నామినేషన్ వంటి సంస్థాగత విషయాలతో సహా వివిధ సమస్యలపై చర్చ జరిపారు.

శ్రీ భాస్కరరావు ప్రతికాప్రకటన ద్వారా పై విషయాలను తెలియచేస్తూ, సమావేశంలో ప్రతిపాదించిన పేర్లను పరిశీలించామనీ, ఆ జాబితాను అఖిల భారత యువజన కాంగ్రెస్ ఆమోదానికి పంపుతున్నామని చెప్పారు

రాజకీయ రంగంలోని వారు ఇతరులను బెదిరించే విషయాలను తాము ఆమోదించలేమని మరో తీర్మానంలో చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఆస్తిపాస్తులపై దర్యాప్తు జరపించాలని ఆ తీర్మానంలో కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

రాజ్యాంగరీత్యా అధికారంలోకొనసాగడానికి హక్కు కోల్పోయినందున ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రాజీనామా చేయాలని మరో తీర్మానంలో కోరారు.

ఆస్తి హక్కును రద్దుపరిచే యత్నాలకు తీవ్రప్రతిఘటన తప్పదని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మరో తీర్మానం ఆమోదించారు.

నియోగ్యోగ్య విధాన పద్ధతిని ప్రవేశపెట్టాలనీ, దేశంలో విద్యార్థులు కల యువకులందరికీ ఉద్యోగాలు చూపించాలని సమావేశం కోరినది.

'చలో అసెంబ్లీ'

(1వ పేజీ తరువాయి)

బహిరంగసభ జరగనున్నదని శ్రీలక్ష్మణ్ తెలిపారు.

నాయకుల విజ్ఞప్తి

7వ తేదీనాటి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జంటనగరాలలోని ప్రజలందరికీ విజ్ఞప్తిచేస్తూ 48 మంది ప్రజాసమితి నాయకులు ఒక ప్రకటన చేసినట్లు సికింద్రాబాద్ ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వై. రావు తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు సభ్యులు నలుగురుకూడా ఇటువంటి ప్రకటనే చేసినట్లు ఆయన ప్రకటించారు. డిప్యూటీ మేయర్ మ్యాడం రామచంద్రమ్మతో సహా 14 మంది కౌన్సిలర్లు కూడా ఒక విజ్ఞప్తి జారీ చేశారు. శాసన సభ్యుడు శ్రీ కె. యస్. నారాయణ మరి ఇద్దరుమాత్రం ప్రకటన చేశారు. విద్యార్థి కార్యాచరణ సమితుల సంయుక్త మండలి, సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన 22 మంది వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కూడా చలో అసెంబ్లీ కార్యక్రమ విజయానికి విజ్ఞప్తి చేశారు.

ఇరువర్గాల కొట్లాటలో ఒకరి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 5

చిత్తూరుజిల్లా రేసనపల్లి గ్రామంలో ఇరువర్గాలమధ్య కొట్లాటలో ఒకవ్యక్తి మరణించారు, మరొకరికి బలంగా గాయాలు తగిలాయి.

గత సోమవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు పొలాలలో నడచిపోతుండగా ప్రత్యర్థి వర్గానికి చెందిన 25 మంది బారికాసి, ప్రాణహాని కలిగించే ఆయుధాలతో ఆ ఇద్దరిపై దాడి జరిపారని నేడిక్కడకు అధికారికంగా అందిన వార్త తెలుపుతున్నది.

గొంతుమీద కత్తిపోట్లు ఫలితంగా ఒకవ్యక్తి అక్కడిక్కడే మరణించాడు తీవ్రంగా గాయపడిన మరోవ్యక్తి అక్కడ పడిపోయాడు.

గ్రామస్థులలో ప్రత్యర్థి వర్గాలమధ్య పాత విరోధాలు కొట్లాటకు కారణమని చెబుతున్నారు.

కొట్లాట, హత్యానేరాలక్రింద పోలీసులు కేసు రిజిస్టర్ చేసి, దర్యాప్తు జరుపుతున్నారని అదేవార్తలో చెప్పారు.

జనవాక్యం

త్యాగరాజ ఆరాధనోత్సవాలు

ఆర్యా

త్యాగరాజు తెలుగువాడయినప్పటికీ, ఆయన కృతులు తెలుగు సాహిత్యానికీ సంగీతానికీ పెన్నిధి అయినప్పటికీ ఆ మహనీయుల తిమిళులమధ్య ఉండిలోపదివసంతు కూడా తెలుగువారికి లేదు. మన రాష్ట్రంలో త్యాగరాజ ఉత్సవాలు కూడా చదరుమదరుగా జరుగుతూ ఉంటాయి పేరిలో కూడా సగానికి పైగా లాంఛనంగా జరుగుతూ ఉంటాయి.

మన రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం కూడా సంగీతోత్సవాలు జరుపుతున్నది కాబట్టి ఈ ఉత్సవాలు ఆర్భాటింగా లక్ష్యరహితంగా జరుపడానికి బదులు త్యాగరాజు పేరిట జరుపాలనీ మనకి తెలుగు రాష్ట్ర మయిందువల్లనయిన దేశమంతటిలో భారీ ఎత్తున త్యాగరాజ ఆరాధనోత్సవాలు ఇక్కడ జరగాలని కోరుతున్నాను.

జె ఇ. ఆగయ్య

లక్ష్మీనగర్ (సికిందరాబాద్)

* * *

కేశవగిరి ప్రజల ఇక్కట్లు

ఆర్యా,

కేశవగిరి సమీపంలోగల కొత్తపేట గ్రామంలో నీటికొరత ఏర్పడింది. బావులలో నీరు లేనందున ప్రజలు దూరాన ఉన్న బోర్ కాస్ మైసారం వల్లాల నుండి మంచినీరు తెచ్చుకొనుచున్నారు. నిత్యావసరాలకు నీరు లేక అనారోగ్యానికి గురవుతున్నారు. ఇక వ్యవసాయ పనులకు నీటికొరతినంగతి చెప్పనవసరం లేదు.

పరిస్థితి ఇంతఅధ్వాన్నంగా ఉన్నప్పటికీ మా గ్రామంలో ప్రభుత్వ రుణాల తాలూకు చెల్లించవలసిన పాత బకాయిల విషయమై రెవిన్యూ నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసుల విషయమై ప్రభుత్వ అధికారులకు తెలియజేసినప్పటికీ ఎట్టి సమాధానమూ లేదు. అంతేకాక ఈనెల 31వ అధికారులు హడావుడిగా ఎట్టి నోటీసులు లేకుండా మా గ్రామానికివచ్చి నాలుగు కరెంటు మోటారు జప్తుచేసుకుని వెళ్ళారు. తిప్పలతంగా బ్రతుకు తెరువుకై సాగించిన కొద్దిపాటి వ్యవసాయం కూడా ఎండిపోతున్నది.

ప్రజలు ఒకవంక బావులలో మంచి నీరు లభించక బాధపడుతున్న సమయములో అధికారులు ఈ విధమైనచర్యలు గైకొనటం శోచనీయం. కనుక ప్రభుత్వమువారు ప్రజల ఇక్కట్లను తొలగించేందుకు సత్వరచర్యలు గైకొనవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

సర్పంచ్

కొత్తపేట

* * *

రాజంపేట హరిజనుల ఇక్కట్లు

ఆర్యా,

కామారెడ్డి తాలూకా రాజంపేట గ్రామంలోని పేదహరిజన ప్రజలు అవాదినుండి గ్రామంలోని సర్వేనం. 37/ ఆ (పదిగుంటలు) సలాన్ని బోండలగడ్డగా ఉపయోగించుకుంటున్నారు ప్రస్తుతం గ్రామంలోని పలుకుబడి కల్గిన వ్యక్తులుతమభూమిలో శవాలు భూస్వాధీనం చేయడానికి అభ్యంతరం తెలిపి, ఈ స్థలంలో ఉన్నగోరీలను తొలగించి పేదల్ని చేస్తున్నారు. బోండలగడ్డగా ఉపయోగించుకోవడానికి మరి జనులకు ఏ ఇతర వసతులు లేనందున గ్రామ పెద్దలతోను, సర్పంచ్‌తోను ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఫలితం కలగలేదు. ఈ విషయంలో జిల్లాకలెక్టరు, తహశీల్దార్ లతో విన్నవించుకున్నాము అయినా ఎప్పుడూ పట్టించుకోలేదు, కాబట్టి శవాలు పూడ్చడానికి పేదహరిజనులకు తగినస్థలం ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

గ్రామహరిజనులు

రాజంపేట

* * *

నార్సింగి పాఠశాలకు నూతన భవనం

ఆర్యా,

మెదక్ తాలూకాలోని నార్సింగి గ్రామంలో ఉన్నతపాఠశాల ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నపాతి భవనంలో నడుస్తున్నది. ఇప్పటికి దాదాపు ఏడు సంవత్సరాల క్రితం ఈ పాఠశాలకొరకు నూతనభవనం కట్టడానికి ప్రారంభోత్సవం జరిపారు. భవనం సగంవరకు కట్టి వదిలివేసారు. ఈ నూతనభవనం పూర్తి అయితే విద్యార్థులు సౌకర్యంగా చదువుకోడానికి వసతులు ఉంటాయని ఎదురు చూస్తున్నారు కాని ఇంతవరకు తియారయ్యే సూచనలు లేవు ఇప్పుడున్న పాతభవనంలో విద్యార్థులకు సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి.

కాబట్టి నూతన భవనాన్ని పూర్తి చేయించి విద్యార్థులకు విద్యార్థినుల విద్యాభ్యాసానికి తోడ్పడాలని విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము

బి.ఎల్లయ్య

తిదితిరులు

నార్సింగి

* * *

హయాత్‌నగర్ గ్రామం దుస్థితి

ఆర్యా,

హయాత్‌నగర్ గ్రామంలో రోడ్డు సౌకర్యములు. మోరీలు ఇటీవల నిర్మించినప్పటికీ అవి క్రమక్రమంగా దెబ్బతింటున్నవి. ఇక గ్రామంలోని బావుల పరిస్థితి కూడ ఇంచుమించు ఇదేవిధంగా వున్నది అవి అన్ని శిథిలావస్థలో వున్నవి వాటిని వెంటనే మరమ్మతులు జరిపించిన అవి కొంతకాలం పాటు చెక్కుచెదరకుండా వుంటాయి మోరీలు సరియైన స్థితిలోలేని కారణాన గ్రామం దుర్గంధమయంతో నిండివుంటున్నది. హయాత్‌నగర్ గ్రామం పరిస్థితి మెరుగుపర్చడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయితీ సమితి అధికారులను కోరుతున్నాము

బి. శంకరయ్య

పోచయ్య

హయాత్‌నగర్

* * *

నార్సింగికి బస్ సౌకర్యం

ఆర్యా,

మెదక్ జిల్లాలో నార్సింగి గ్రామం పెద్దగ్రామమైనప్పటికీ ఇక్కడికివచ్చే ఆర్.టి.సి బస్సులు నిర్ణీతవేళలకంటే బస్సులరాకపోకలు సకాలంలో కొనసాగని కారణాన తమల్ని ఇతర గ్రామాలకు వెళ్ళకోరు గ్రామస్థులు ఇరుగుపొరుగు గ్

వివిధసంస్కృతుల సహజీవనానికి కేరళే నిదర్శనం

అమెరికన్ జర్నలిస్టు గైట్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (యు. ఎన్. ఐ.)

వివిధమతాల మధ్య, వివిధ జాతుల మధ్య సామరస్యానికి, సహజీవనానికి కేరళ ఒక ప్రత్యక్ష నిదర్శనమని అమెరికన్ జర్నలిస్టు గైరెట్ అన్నారు.

"కేరళలో వివిధ మతాలకు చెందిన ప్రజలు తమ సంస్కృతిని సంరక్షించుకుంటూ సహజీవనం గడుపుతున్నారని ఆయన శాన్‌ఫ్రాన్సిస్కో ఎగ్జామినర్ అనే పత్రికకు పంపిన "అన్ని మతాలలో విశ్వాసం" అనే వ్యాసంలో పేర్కొన్నారు.

"ఇక్కడ క్రైస్తవమతం ఐరోపా కంటే ప్రాచీనమైనది. భారతదేశంలో కేవలం మిక్కిలి పురాతనమైన ముస్లిం మసీదు ఇక్కడ ఉన్నది. యూదు మతస్థులుకూడా ఇక్కడ అనాదిగా నివసిస్తున్నారు."

"ఈమతాలన్నిటికన్న ప్రాచీనమైన హిందూమతంపిటన్నిటికి ఇక్కడఆతిథ్యమిచ్చింది" అనికూడా ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

"మనం మన మత సామరస్యాన్ని గురించి గొప్పలుచెప్పుకు నేముందు మనం హిందువులను ప్రశంసించాలి. మనం చెప్పిన విషయాలనువారు అంతకుముందు కొన్ని శతాబ్దాలనుండి ఆచరిస్తున్నారు. మనం పరస్పరం నాస్తికులని ఆరోపించుకుంటూ యుద్ధాలలోమునిగి ఒకరినొకరు తినేలా చెట్టుకుంటున్న రోజులలో వారు క్రొత్తగా తమదేశానికి వచ్చిన వారందరికీ మతం విషయంలో పూర్తిస్వేచ్ఛఅందచేసారు" అని ఆయన అమెరికన్ పాఠకులకు తెలియచేశారు.

అనాదిగా వస్తున్న సహజీవనానికి విరుద్ధంగా ఆయిన ఈక్రింది విషయాలను ఉదహరించారు

1. సుమారుగా ఆయిదవశతాబ్దంలో పర్షియామార్గాన భారతదేశానికి వచ్చిన నెస్టోరియన్ క్రైస్తవులు తొమ్మిదవ శతాబ్దంలో వాలియపల్లివద్ద నిర్మించిన చర్చి

2. మొగల్ చక్రవర్తులు భారతదేశంలో బలత్కారంగా ఇస్లాంను అవలంబించ చేయటానికి ఎంతోపూర్వమే కుంగనూరులో నిర్మించబడిన మసీదు. ఇది దేశంలోకెల్లా పురాతనమైనమసీదు

3. పోర్చుగీసు కాదలిక్కులు నిర్మించిన డచ్ భవనం దానిపై హిందూమతనీతి సూత్రాలను ఉత్కీర్ణించారు.

4. ఒక డచ్ నాకకెప్టెన్ తినపడ మేటవేసుకునిపోయిన భూమికి తగులుకొని కదలనప్పుడు హిందూ దేవతలను ప్రార్థించి పరికాలవద్ద నిర్మించిన దేవాలయం.

ఈ మతాలన్నిటికి ఆతిథ్యమిచ్చిన హిందూసాంస్కృతి ఇప్పటికీ సజీవంగా ఉన్నదని చెబుతూ ఆయనఇలాఅన్నారు

"వివిధ సంస్కృతులు ఒకటిగాకలిసిపోవాలంటే అవతిమ స్వీయరూపాన్ని కోల్పోవలసి ఉంటుందనే వాదనకు ఈ అనుభవం పూర్తిగా విరుద్ధమైనది. ఈ మతాలన్నిటికన్న ప్రాచీనమైన హిందూమతంపిటన్నిటికి ఇక్కడఆతిథ్యమిచ్చింది" అనికూడా ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

"మనం మన మత సామరస్యాన్ని గురించి గొప్పలుచెప్పుకు నేముందు మనం హిందువులను ప్రశంసించాలి. మనం చెప్పిన విషయాలనువారు అంతకుముందు కొన్ని శతాబ్దాలనుండి ఆచరిస్తున్నారు. మనం పరస్పరం నాస్తికులని ఆరోపించుకుంటూ యుద్ధాలలోమునిగి ఒకరినొకరు తినేలా చెట్టుకుంటున్న రోజులలో వారు క్రొత్తగా తమదేశానికి వచ్చిన వారందరికీ మతం విషయంలో పూర్తిస్వేచ్ఛఅందచేసారు" అని ఆయన అమెరికన్ పాఠకులకు తెలియచేశారు.

అనాదిగా వస్తున్న సహజీవనానికి విరుద్ధంగా ఆయిన ఈక్రింది విషయాలను ఉదహరించారు

1. సుమారుగా ఆయిదవశతాబ్దంలో పర్షియామార్గాన భారతదేశానికి వచ్చిన నెస్టోరియన్ క్రైస్తవులు తొమ్మిదవ శతాబ్దంలో వాలియపల్లివద్ద నిర్మించిన చర్చి

2. మొగల్ చక్రవర్తులు భారతదేశంలో బలత్కారంగా ఇస్లాంను అవలంబించ చేయటానికి ఎంతోపూర్వమే కుంగనూరులో నిర్మించబడిన మసీదు. ఇది దేశంలోకెల్లా పురాతనమైనమసీదు

3. పోర్చుగీసు కాదలిక్కులు నిర్మించిన డచ్ భవనం దానిపై హిందూమతనీతి సూత్రాలను ఉత్కీర్ణించారు.

4. ఒక డచ్ నాకకెప్టెన్ తినపడ

మరణం

శ్రీ ఎన్. లింబయ్యప్పా, లారీ యజమానులు (స్పేడ్యూతో పెయింటింగ్ హౌస్ (ప్రొపయిటరు) 28-1-70 తేదీ స్వర్గస్థులైనారు. 10 వ రోజు అనగా 6-2-70 తేదీ ఈరోజునే గొలికొండ, హైదరాబాద్ -12లో జరుపబడును.

వారి కుటుంబసభ్యులచే ప్రకటితము

(ఆర్ -5720)

ఇతోధికంగా ధాన్యం ఉత్పత్తికి యూరియా వాడకంపై ప్రయోగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

కేవలం పర్జాధారంపై పరిపండించే భూముల విషయంలో, యూరియా ద్రావకాన్ని విమానంలోనుండి పైరు మీద చల్లడంద్వారా, ఇప్పటికంటే యికరానికి సుమారున 45½ రూపాయలు అధికంగా గడించటం సాధ్యపడుతుందని, మధ్యప్రదేశ్‌లో, రాయపూర్, బిలాసపూర్ జిల్లాలోని సుమారు12.000 యికరాలలో ఇటీవల జరిపిన ప్రయోగాలవల్ల తేలింది.

పరిమొక్క పెరుగుదలలో కీలకమైన పుట్టాలలో, నేలలో చాలినంత తడి లేనిపక్షంలో, పైపాటుగా,యూరియా వాడటంవల్ల ప్రయోజనం ఉండదు. ఇలాంటి సందర్భాలలో బాగాఘూషైన యూరియా ద్రావకాన్ని, పరిమొక్కల మీద విమానంలోనుంచి చల్లడంవల్ల ఇబ్బంది తొలగిపోగలదని తేలింది

పైరువేసిన 55-68 రోజులకు 1969 అక్టోబరులో ఈ విధంగా యూరియా ద్రావకాన్ని విమానంలోనుంచి చల్లించడమయింది. చల్లించినచోట్ల, సుమారున ప్రతిహెక్టారుకు సుమారుగా 2 1/2యికరాలు భూమిలో 23.28 క్వింటాలు ధాన్యం పండగా, ఈద్రావకం చల్లని చోట్ల దిగుబడి 20 69 క్వింటాలులు మాత్రమేఉంది. అంటే హెక్టారుకు 2 60 క్వింటాలుల ధాన్యం అదనంగా పండిందన్నమాట క్వింటాలు ధాన్యం ధర రు. 60చొప్పున, ఈఅదనపు దిగుబడిధర రు. 156అవుతుంది. యూరియా ధరి, దానిని చల్లించడానికి అయ్యేఖర్చు కలిపి దాదాపు రు 41.50 అవుతుంది. ఇదిపోను, నికరంగా, హెక్టారుకు రు 115 రూపాయాల అధికాదాయం ఉంటుందని తేలింది.

గద్వాల్ మునిసిపల్ కార్మికసంఘ ఎన్నికలు

గద్వాల్, ఫిబ్రవరి 5

గద్వాల్ మునిసిపల్ కార్మికసంఘ సమావేశం ఇటీవలజరిగింది. సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ జి.వి. ప్రతాప్ రెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ దేవన్న, శ్రీ తిమ్మన్న. కార్యదర్శి శ్రీ కె. జగన్నాథం. కోశాధికారి శ్రీ టి. సలామ్, సలహాదారుడు అడ్వొకేట్ శ్రీ జి. నాగప్ప సభ్యులు శ్రీయుతులు లక్ష్మిబాయి, హనుమక్క, సవరమ్మ,దేవమ్మ బోదన్న, సవరన్న, హనుమంతు, తిక్కమ్మ, గంగన్న పెర్మాల్ సాయమ్మ

పి.ఎస్.పి. నాయకుల విభేదాలు సర్దుబాటు

గోరే విజ్ఞప్తిపై రాజీనామా సంకల్పం విరమణకు కామత్ అంగీకారం

బరోడా. ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యత్వంనుండి పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు అధ్యక్షపదవినుండి రాజీనామాచేయవద్దని పి ఎస్.పి.అగ్రనాయకులలోఒకరైనశ్రీహెచ్.వి కామత్‌కు సన్నచెప్పడంలో పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం గోరే కృతకృత్యుడు కావడముతో పార్టీలో తీవ్ర సంక్షోభం తప్పిపోయినది

అధికార కాంగ్రెస్ పార్టీపట్ల శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వంపట్ల పి.ఎస్.పి. జాతీయకార్యవర్గం వైఖరితో ఏకీభవించడం తనకు అసాధ్యమైనందున పార్టీలో పదవులనుండి తాను వైదొలగడం మంచిదనే అభిప్రాయాన్ని శ్రీ కామత్ వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది

జాతీయ కార్యవర్గం ఆమోదించిన రాజకీయ తీర్మానం ముసాయిదాలో, అధికార కాంగ్రెస్‌తో తమపార్టీ సంప్రదింపులు జరుపాలన్న భాగానికి భాష్యమ్యుడు కావడం తనకు ఇష్టంలేదని శ్రీ కామత్ శ్రీ గోరేకు తెలిపినట్లు భావిస్తున్నారు.

పి.ఎస్.పి. సంప్రతింపులు జరపడానికి ఒక్కఅధికారకాంగ్రెస్‌పార్టీపై మాత్రమే ప్రత్యేకించి పేర్కొనడంతో పార్టీతీర్మానం విధానంలో పడినట్లు తాను భావిస్తున్నానని శ్రీ కామత్ చెప్పారు. ప్రజాస్వామ్య సోషలిజమ్ సిద్ధాంతంలో విశ్వాసం కలిగిన అన్ని పార్టీలతో సంప్రతింపులు జరుపడానికి తీర్మానంలో సంసిద్ధతను ప్రకటించాలని ఆయన కోరారు.

అధికార కాంగ్రెస్‌తో సంప్రతింపులను పి.ఎస్.పి కోరిక తీసుకుంటున్నదని వ్యతిరేకత వెలిబుచ్చుతూ, అధికార కాంగ్రెస్ పార్టీయే మనవద్దకు రావాలని శ్రీ కామత్ అన్నట్లు తెలుస్తున్నది

ఎమైనప్పటికీ, జాతీయ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంతో తాను ఏకీభవించలేకున్నానని, అందువల్లకార్యవర్గ సభ్యత్వానికి, కేంద్ర పార్లమెంటరీ బోర్డు అధ్యక్షపదవికి రాజీనామా చేయదలచానని శ్రీ కామత్ తెలిపారు.

ఐతే రాజీనామా యోచన విరమించుకొని, తీర్మానానికి సవరణ ప్రతిపాదించవచ్చునని శ్రీ గోరే విజ్ఞప్తి చేయగా, శ్రీ కామత్ రాజీనామా సంకల్పాన్ని విరమించుకున్నారు

బెల్లంపై వసూలుచేసిన అమ్మకంపన్ను రైతులకు వాపసుచేయాలని విజ్ఞప్తి

కామారెడ్డి, ఫిబ్రవరి 5

కామారెడ్డి పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశము ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ కె. రాజారెడ్డి అధ్యక్షతన జరిగినది. వివిధ స్థాయి సంఘములు ఆమోదించిన తీర్మానములను ఈ సమావేశం ధృవపరిచినది

ఆరోగ్యము పారిశుద్ధ్యమునకు సంబంధించిన అంశములపై చర్చలోపాల్గొన్న సభ్యులు ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రము. మెడికల్ ఆఫీసర్ సమితిలోని అన్ని గ్రామాలు దర్శించి అక్కడివారికు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరినారు. కుటుంబ నియంత్రణ పథకం క్రింద ఏర్పాటు చేయబడిన సబ్-సెంటర్లకు పనితీరు తగినంతగా సక్రమముగా నడిపించాలని కోరినారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రాజారెడ్డి జిల్లాఅధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

తాలూకాలోని ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు రైతులనుండి చెరుకు కొనుధర ప్రభుత్వం నిర్ణయించినధర చెల్లించడానికి ఏర్పాట్లుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్న తీర్మానాన్ని శ్రీ సూర్యకాంతరావు. (మోషం పూర్ సర్పంచ్) ప్రతిపాదించగా శాబ్దిపురం శ్రీ రామరెడ్డి బలపర్చారు ఈప్రాంతం నుండి 5 వేల టన్నుల మేరకు చెరుకు నిజాంచెక్కెరి ఫ్యాక్టరీకిగానీ, జానకంపేట చెక్కెరి ఫ్యాక్టరికిగాని పంపుటకు అనుమతించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

కామారెడ్డిలోని గంజి వర్తకులు రైతులు అమ్ము బెల్లముపైవిధించు సేల్సు టాక్సు చట్టవిరుద్ధమని, హైకోర్టు తీర్పుకుభిన్నమని పేర్కొంటూ గుర్కుల్ సర్పంచ్ శ్రీ నారాయణరావు ప్రతిపాదించిన తీర్మానమును శ్రీ భాస్కర్ చిన్న మల్లారెడ్డి బలపరిచారు. ప్రభుత్వము సత్వరముగా జోక్యము కలిగించుకొని ఈవిధంగా వసూలుచేసిన సేల్సు టాక్సును తిరిగిరైతులకు ఇప్పించాలని ఈతీర్మానంలో విజ్ఞప్తిచేసారు.

అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి వర్గానికి మెజారిటీ

మంత్రి జి. సి. వెంకన్న ప్రకటన

అనంతపురం, ఫిబ్రవరి 5 (పి.టి ఐ)

అనంతపురం జిల్లాలోని మెజారిటీ శాసన సభ్యులు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని బలపరుస్తున్నారని లము పరిశ్రమల మంత్రి శ్రీ జి సి. వెంకన్న మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన శ్రీ ఎ. చిదంబరి రెడ్డి తాళంవేసి ఉంచడంపట్ల శ్రీ వెంకన్న ఆశ్చర్యం ప్రకటించారు. ఒక డజనుమంది వ్యక్తులు భవనాన్ని కాపలా కాస్తున్నారని ఆయన ఆరోపించారు.

శ్రీ చిదంబరిరెడ్డి వర్గానికి చాలా కాలం క్రిందటే మెజారిటీ పోయినదనీ, ఆయన స్వాధీనంనుండి భవనాన్ని తిరుపరం చేసుకోవడానికి చట్టరీత్యా అవసరమైన చర్యలు తీసుకొంటామనీ శ్రీ వెంకన్న చెప్పారు.

కొత్తకాంగ్రెస్‌కు చెందిన నూరు మంది ఈనెల 21 22 తేదీలలో జిల్లా స్థాయిసదస్సు జరిపడానికి నిర్ణయించారనీ, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని ఈ సదస్సులో ప్రసంగించడానికి ఆహ్వానిస్తున్నామనీ ఆయన వెల్లడించారు.

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పక్షంవారు జిల్లా కాంగ్రెస్ భవనం వెలుపల సభ జరిపారు.

800 మంది ఈ సభకు హాజరైనట్లు పాత కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు.

మోనోపాడ్ బ్లాకు పంచాయతీరాజ్ సిబ్బంది ఎన్నికలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5

మోనోపాడ్ బ్లాక్ యూనిట్ పంచాయతీరాజ్ కార్యాలయ సిబ్బంది సంఘం ఎన్నికలు జనవరి 28వ తేదీన శ్రీ జల్వాకర్ అలీ అధ్యక్షతన జరిగాయి.

ఈక్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడుశ్రీమతాన్ అలీ, ఉపాధ్యక్షుడు శ్రీ సి పురుషోత్తం. కార్యదర్శి శ్రీ ఎమ్. శివశంకర్ రెడ్డి, కోశాధికారి శ్రీ వర్గీస్ గౌడు.

పరకాల జూనియర్ కాలేజి ఏర్పాటుకు చర్యలకై విజ్ఞప్తి

విద్యా మంత్రికి స్థానిక శాసన సభ్యుని లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 5

వరంగల్ జిల్లా పరకాలలో జూనియర్ కాలేజి స్థాపనకు సంబంధించిన పరిస్థితులను సడలించి అక్కడ కాలేజీ స్థాపనకు వెంటనే అనుమతించాలని స్థానిక శాసన సభ్యుడు శ్రీ జంగారెడ్డి రాష్ట్ర విద్యా శాఖా మంత్రికి వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేసారు. ఆయన ఈ లేఖలో ఇంకా ఇలా అన్నారు.

పరకాలలో జూనియర్ కళాశాల కొరకు 25 వేల రూపాయల విరాళము మరియు 20 ఎకరముల భూమియివ్వమని పరిక పెట్టినారు.

కాని దురదృష్టవశాత్తు గత నెల 20 వ తేదీన వడగండ్ల వర్షము పడుటవలన విరాళములు రైతుల వద్ద నుండి వసూళ్ళు చేయుట చాల కష్టముగా నున్నది. కనుక ఇంతవరకు ఎనిమిదివేల రూపాయలు మాత్రమే వసూలు చేయగలిగినాము. ఇతరి చోట్ల జూనియర్ కళాశాల ప్రారంభము జరిగి పరీక్షలలో కాకపోవటము వలన విద్యార్థులు చాలా ఆందోళన చెందుతూ, వేరే కళాశాలలో దరఖాస్తులు పెట్టుకొనుచున్నారు. దీనివలన విద్యార్థులు చాలా బాధలకు గురికావలసి వచ్చుచున్నది. తల్లిదండ్రులు కూడా ఆర్థికముగాచాలా బాధలకు గురి కావలసి వచ్చును.

కావున వెంటనే పైపరిస్థితులదృష్ట్యా ఈ పరితులను సడలించి కళాశాలను స్థాపించి విద్యార్థులు మరియు ప్రజలు పడుచున్న ఆందోళనను నివారించాలని శ్రీ జంగారెడ్డి విజ్ఞప్తి చేసారు.

కామారెడ్డి సమితిలో రోడ్డ నిర్మాణం

కామారెడ్డి, ఫిబ్రవరి 5

కామారెడ్డిసమితి ఆర్థిక విషయాల సాయిసంఘం ఇటీవల సమావేశమై 1968-69 సంవత్సరపు ఆర్థిక వార్షిక పరిపాలనా నివేదిక వార్షిక లెక్కల జాబితాను ఆమోదించారు. రెండువేల రూపాయల మేరకు, "హంస" సంకర మక్కజొన్న విత్తనములు కొనుగోలుకు మంజూరి ఇచ్చారు. ఎర్రపహాడు ఆరోగ్యకేంద్రము భవనమునకు విద్యుద్దీకరణ చేయుటకు మరియు హరిజనవిద్యార్థులకు విద్యావిషయకి సదుపాయము కల్పించుటకై 2400 రూపాయలు మంజూరు చేసారు.

20 నయాపైసల గ్రాంటు క్రింద, పాతరాజంపేట, కొటాల్‌పల్లి రామేశ్వర్ పల్లి గ్రామాలకు 25 వేల రూపాయల భర్తుపై అప్రోచురోడ్లు నిర్మించుటకు మంజూరి ఇచ్చారు. సమితిప్రాంతములోని 36 గ్రామ పంచాయతీల బడ్జెట్ అంచనాలకు కూడ మంజూరు చేసారు.

తెలంగాణా ఉద్యమాన్ని బలపరచడానికి ప్రజలు నిరాకరిస్తున్నారట

వెంగళరావు ప్రకటన: మంత్రిపదవి పోయిన మీదటే రాజు వైఖరి మారినట్లు ఆరోపణ

కాకినాడ, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

ప్రత్యేక తెలంగాణా అభ్యర్థిని పెంచుకు ఉన్న వాస్తవిక పరిస్థితులను ప్రజలకు తెలియచేశారని అందువల్లనే వారు ఇక ఉద్యమానికి తమ సహకారాన్ని అందచేయడంలేదని హోంమంత్రి శ్రీవెంగళరావు అన్నారు

లోకసభ మంత్రివర్గంలోవుంటూ తెలంగాణాకు అన్యాయంచేసినవారే ఇప్పుడు తెలంగాణా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని చెబుతూ హోంమంత్రి పైవిధంగా అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే వ్యవసాయ వారిక్రాయికి రింగాలలో తెలంగాణా అభివృద్ధిని సాధించినదని ఆయన చెప్పారు. ఒక్క వారిక్రాయికి రింగాలలోనే 150 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగినదని 40 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించటం జరిగిందని ఆయన తెలిపారు

లోకసభ మంత్రి పదంలో ఉంటూ తెలంగాణాకు అన్యాయం చేసినవారే ఇప్పుడు తెలంగాణా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు

నాయకుల వ్యక్తిగత తెగాదాల కారణంగా గత సంవత్సరం ప్రారంభించిన ఈ ఉద్యమం వల్ల 50 కోట్లరూపాయల దాకా నష్టం వాటిల్లినదని, ఇతర ప్రాంతాల వారు తెలంగాణాలో స్థాపించ దలచిన పెద్ద పరిశ్రమలు నిలిచిపోయాయని దానివల్ల ఆ ప్రాంతంలో ఉద్యోగావకాశాలు కూడా స్తంభించినవని ఆయన అన్నారు.

గోవాలో వలె తెలంగాణా ప్రాంతంలో కూడా జనవాక్య సేకరణ జరిపాలని మాజీ మంత్రి వి బి. రాజు వాదనను ప్రస్తావించి ఇటీవలి సరికూర్పు మంత్రివర్గంలో కొనసాగుతూ, మంత్రి పదవి పోగానే ఈ విధంగా వైఖరి మార్చుకున్నారని మంత్రి ఆరోపించారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో ప్రభుత్వ సుస్థిరత ఆవశ్యకతను తెలంగాణా ప్రాంత శాసన సభ్యులు గుర్తించాలని ప్రత్యేకించి కాంగ్రెస్ వారులు పక్షపాతంగా ఉండాలని ఆయన సూచించారు.

పేదరికాన్ని ఆసరాగా తీసుకొని శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్లు ఇటీవల సాగించిన బీభత్సకాండను, గురించి ప్రజలే వివరించారని ఆయన అన్నారు

ఆ ప్రాంతంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం ధృఢవైఖరిని అవలంబిస్తున్నదని, జిల్లా అభివృద్ధికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు,

ఈ సభకు దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు.

అతిథులకు స్వాగతం చెపుతూ ఆ గ్రామానికి, విద్యుచ్ఛక్తి మంచినీటి సరఫరా ఏర్పాటు చేయించాలని మాజీ శాసనసభ్యుడు శ్రీ తిరుపతి రావు విజ్ఞప్తిచేసారు.

దొంగసారా సీసాల స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 5

అక్రమంగా తయారుచేసి, సీసాలకు పట్టి, సీళ్ళువేసి, రవాణాకు సిద్ధంగా ఉంచినసారానుఆబ్కారీ సిబ్బంది పట్టుకున్నారు.

తాయగుడా ప్రాంతంలోని ఒక ఇంటిపై ఇటీవల జరిపిన దాడిలో ఆబ్కారీఅధికారులు పైవిధంగాదొంగ సారాను పట్టుకోవడం జరిగింది.

సీసామూతలు, నకిలీ లేబుల్సు సీళ్ళువేసే యంత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

మహమ్మద్ అబుల్ మజీద్‌ఖాన్, ఎన్. హబీబుద్దీన్ కాదరి పతేఅలీఖాన్ తదితరి రెవిన్యూ అధికారులు ఈదాడిని నిర్వహించారు.

హిదాయతుల్లా మనిలా ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (పి.టి ఐ)

ఫిలిప్పీన్స్ రాజ్యాంగ దినోత్సవాలలో (ఫిబ్రవరి 8) పాల్గొనడానికిగాను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదాయతుల్లా సతీ సమేతంగా నిన్న మనిలా ప్రయాణమై వెళ్ళారు ఫిబ్రవరి 13వ అయిన తిరిగి వస్తారు.

హైదరాబాద్ టెలిఫోన్స్

30, 31, 32, 39, 46, 47, 48, 51, 52, 53, 73, 74, 75, లతో ప్రారంభమయ్యే నెంబర్లకుసంబంధించిన టెలిఫోన్ బిల్లులు బాకీలుపున్న వారికి పంపబడినవి. బిల్లులు అందనియెడల దయచేసి ఫోన్ నెం 45678తో సంప్రదించండి డూప్లికేట్ బిల్లులు పొందగలరు. ఈ బిల్లులు 15వ తేదీలోపు చెల్లించవలెను.

ఖచ్చితంగా డబ్బు చెల్లించి అసౌకర్యాన్ని తప్పించండి.

మీకు అత్యుత్తమ సర్వీసు చేయుటకు తోడ్పడండి.

డిస్ట్రిక్టు మేనేజరు

టెలిఫోన్స్, హైదరాబాదు-32

అడ్రసు మార్పు

ఎమ్.జి. బ్రదర్స్ లారీ సర్వీస్

హైదరాబాద్ : వారు తమ ప్రస్తుతపు బుకింగ్ డెలివరీ పెట్టెల్లు వారి కొత్త ఆవరణలు 15-8-130: చోంబజారుకు (పూర్వం గుడ్ ఇయర్ ఇండియాలిమిటెడ్ వారు ఆక్రమించుకొన్న) భవనంలోకిమార్చారు

(ఆర్ : 5719)

దగ్గా? వెప్స్

దగ్గు, గొంతుకనొప్పికి అద్భుతంగ పనిచేయు నివారిణి

ఒక వెప్స్ బిళ్ళను నోటిలో కరగనీయండి. అప్పుడు జీవమైన, ఉపశమనకారులైన ఓషధుల సారమును వెంటనే పనిచేయనారంభిస్తాయి. ఈ సారములు మీ శ్వాసతో కలిసిపోయి. మీ గొంతును, ఊపిరి తిత్తులను ఉపశమనపరుస్తాయి. మీకు దగ్గు వర్షిసప్పుడు, గొంతుక నొప్పి పెట్టినప్పుడు, లేక జలుబు చేసినప్పుడు అవి ఎంతో సమర్థంగ పనిచేస్తాయి; సుఖకరంగా ఉంటాయి.

వెప్స్ 50 ఏళ్ళకు పైగా నమ్మబడిన దగ్గు నివారిణి

ADMISSION NOTICE

For

GOVT. OF INDIA & A.P. STATE (RECOGNISED)

DIPLOMAS & DEGREES

Boys & Girls, Employed & Unemployed by post and person. Admissions are going on for limited seats & will remain upto Feb. 18, 1970.

a) GRADUATESHIP: AMIE (I), Studentship. Sec. A & B in Civil, Mech. Elect. Mining & Chemical.

b) GRADUATESHIP: Telecommunication. Sec. "A" & "B".

c) GRADUATESHIP: Aeronautical Engg. Part I, II & III.

GRADUATESHIP: Electronics & Radio (IERE UK) Production Engg. Marine, Engg. & Naval Architech (UK).

(All above Courses are recognised by Govt. of India & A.P. & UPSC as Equ. to B.E. Degree)

e) GRADUATESHIP: Automobile Engg. (AMIAE).

f) STATE BOARD OF TECHNICAL A.P. Diplomas: L.C.E., L.M.E. & L.E.E. (Ist & Final Year).

g) GOVT. OF INDIA: Radio Officer Courses, Auto Mech. Radio Mech. Radio & TV Draftsman Civil/Mech. Wireless, Refrigeration & Fitter

i) GOVT OF A.P. Elec: Supervisor & Agriculture.

j) CITY & GUILDS: Elect. Engg.

ADMISSION QUALIFICATION: SSC, or HSC or PUC or B.Sc. or Diploma Holders. Failed SSC students can join for Some Courses.

FACILITIES OFFERED: Hostel for Outsiders. Regular/Morning/Evening Classes for Unemployed, Employed & Shittwise Students, Workshop Training, Library Scholarship. Sports etc.

PROSPECTUS Rs. 2: at Counter & Rs. 2-50 by M.O.

THE COLLEGE OF ENGINEER'S

1-8-525-B, Above Syndicate Bank Ltd., Chikkadpalli. HYDERABAD-20. Phone No.: 34641.

OFFICE HOURS: 8 A.M. TO 2 P.M. & 4 P.M. TO 9 P.M.

గద్వాల్ టైలర్ల సంఘం ఎన్నికలు

గద్వాల్, ఫిబ్రవరి 5

గద్వాలటైలర్ల సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ జి. వి. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ జి. వి. ప్రతాప్ రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. నారాయణ, శ్రీ ఎస్. పత్తార్, కార్యదర్శి శ్రీ టి. సలామ్, సంయుక్త కార్యదర్శులు శ్రీ ఎస్. కృష్ణగోపాల్, శ్రీ ఎమ్. నాగయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీయుతులు మిర్జాఅలిబేగ్, సఫార్ షాహెబ్, అబుల్ సలీమ్ సాహెబ్, కోశాధికారి శ్రీ కె జగన్నాథం సలహాదారుడు అడ్వకేట్ శ్రీ జి. నాగప్ప.

పెండికన్న ముందు—పెండ్లి తరువాత

45 సంవత్సరముల అనుభవముల భూతాత్పర్యంలోనే గాక ఇతర దేశాలలో చేసుగాంచిన డాక్టర్ చౌహాన్ (పిప్పి మెంటు రబ్బరు) యు పాండ్రుగాని ఆడవాండ్రు గాని కుటుంబ నియంత్రణ కలవారు డాక్టర్ గారిని సంప్రదించి మొదటినుండి మీ పరిక్షా ఫలితాలను పొందండి డాక్టరుగారు లక్షల కొద్దీ రోగులను బాగుచేసినవారు

ఒక కళ్ళ చిన్నతనంలో చదువుసంధ్యలవల్లనైన మరియు పెద్ద వయస్సులో బలహీనత వల్లనైన మరియు ఏ విధంగానైన బలము తగ్గిన యెడల మీరు భయపడకుండ డాక్టర్ వద్దకువచ్చి మీ సమస్యను ఎప్పటికీ సుఖముగా నుండుటకు పరిష్కరించుకోగలరు

ముఖ్య విషయము:- ప్రతిఒక్క బలహీనత జ్ఞాపకశక్తి లేదా మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల మూత్రము యొక్క ఏ గోళాలైన వైట్ల్ దిమ్ము ఏవిధమైన మీకు సంకోచము లేకుండ బాగు చేయబడును మరియు బలహీనత బిజిలీమిషన్ లతో చేయబడును.

బస్తీ రోజులో బాగుచేయబడును సంప్రదించు సమయము:-

ఉదా॥ం. 9-00 నుండి 1-00 వరకు సాయం. 4-00 నుండి 9-00 వరకు

మేనేజర్ కులీప్ మెడికల్ హోల్ (1947 స్థాపితము)

మొఘలింజాహిరోడ్, మొఘలింజాహి మార్కెట్ వద్ద, హైదరాబాదు (ఎ.పి)

(KHAN & SONS) ఫోన్ : నెం: 52237



ప్రపంచమంతటాగల సుందర సినీమా తారలు శుద్ధమైన సౌమ్యమగు లక్స్ గురించి ఏమంటున్నారో విన్నారా?

వింటారా ఏమంటుందో విఖ్యాత తార విజయ నిర్మల

'లక్స్ నా వర్చస్సుకు కేవలం దివ్యమైనది'

ఒకహృదయాకాశపు దివ్యతారకేగా మీరూనూ! చేకూర్చు కోరాదా మీ వర్చస్సుకు లక్స్ సంరక్షణ

LUX WHITE

వింటాస్ - LTS. 251-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

అంజలి

రోజూ ఉదయం 10.30 ఆట

'దొరలూ దొంగలూ'

కైశంకర్ భారతి, నగేష్, విజయలలిత

షోలు: 0-50, 1-00, 1-40, 1-80

7వ సంయుక్తవారం

శుభలక్ష్మి మూవీస్:

మా నాన్న నిర్దోషి

కృష్ణ, విజయనిర్మల, సుమ్మడి, నాగభూషణం, మిక్కిలినేని, రాజబాబు, విజయలలిత, సూర్యకాంతం, రమాప్రభ

అలంకార్ సాగర్

సికిందరాబాద్ హైదరాబాద్

నేడు 3 ఆటలు : 2-30, 6-30, 9-30

సంగమ్

హైదరాబాద్

నేడు 3 ఆటలు : 2-00, 6-00, 9-30

సరోజ్-వరంగల్

8వ సంయుక్త వారం

బసంత్ రాజేశ్వర్

హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

దుర్గాకామందిర్-వరంగల్

అంబేద్కర్ ప్యాలెస్-బుమ్మంపెట్

శ్రీ ఫిలిమ్స్ రిలీజ్

నేడే ఉదయం 11.00 గంటల ఆటతో విడుదల

శ్రీ కల్పనాలయ

'శ్రీమంతులు'

దర్శకత్వం : రామన్న

ఎమ్. జి. రామచంద్రన్, బి. సరోజదేవి, నరేష్, అశోకన్

కడుపు పై దరాబాద్

ఫిబ్రవరి 8 తేదీ ఆదివారం నుండి

రోజూ 4 ఆటలు:

ఉ: 11.00, 2.30, 6.00, 9.30

శ్రీ ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి

బసంత్‌లో

ఉదయం 11-30 గం

'నిన్నే పెళ్ళాడుతా'

ఎన్. టి. రామారావు, భారతి

షోలు: 0-50, 0-75, 1-00, 1 50, 2-00

NATARAJ 70 MM

నేడే మధ్యాహ్నం 3.30కువిడుదల

ఎమ్. జి. ఎమ్, సమర్పించు అత్యుత్తమ చిత్రం



(70 ఎమ్ ఎమ్ అండ్ కలర్)

రోజూ: 3-30, 6-15, 9-30.

SANGEET DELUXE 70mm

నేడే మధ్యాహ్నం 3-30కు విడుదల

ప్రేమించదలచిన నర్తకి హృదయ విదారకమైన గాథ

"స్వీట్ చారిటీ"

(70 ఎమ్ ఎమ్‌లో)

Broadway's smash musical now the most exciting movie in years!

SWEET CHARITY

A UNIVERSAL PICTURE

ఆంధ్రప్రజేశ్ స్టీరియోఫోనిక్ సౌండ్ పద్ధతిలో "స్వీట్ ఛారిటీ" గొప్ప సంగీతం విని ఆనందించండి:

రోజూ: 3-30, 6-30, 9-30

ప్లాన్లు ఉ: 10-30 నుండి 12 30 మరియు ఆటల వేళల్లో

నిశ్శబ్దానికి ముందు గాబుక్ చేసుకోండి

మొదటి 2 వారాలు కాంప్లిమెంటరీలు లేవు

2వ వారం

Ramakrishna 70mm Air Conditioned

మొదటి 5 రోజుల్లో రికార్డు కలెక్షన్లు: 30,162-80 1960-70 సంవత్సరం మీ అభిమాన తారల నోసనా పెడ్డాను చూడండి



రోజూ: 3-30, 6-30, 9-30

ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12-30కు ప్రత్యేక ఆట

స్వచ్ఛంద సంస్థల ద్వారా మెడికల్ కాలేజీల నిర్వహణ

కేంద్ర మంత్రి బి. ఎస్. మూర్తి సూచన

మద్రాసు, ఫిబ్రవరి 5 (పి టి.ఐ.)

వైద్య కళాశాలలు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలను ప్రయివేటువ్యక్తులకూ, స్వచ్ఛందసేవా సంస్థలకూ అప్పగిస్తూ వైద్యశాఖలో అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని అమలుపరిచాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సూచించారు.

అవిభంగా ఏర్పడే వైద్య కళాశాలకు ప్రభుత్వం గ్రాంట్లు ఇవ్వవచ్చనీ, ఆస్పత్రులలోనున్న పడకల ఏర్పాటు చూడవచ్చనీ నిన్న ఇక్కడ ఆంధ్ర మహిళాసభలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

బలవర్ధకమైన ఆహారం లోపించడం, దారిద్ర్యం, నిరక్షరాస్యత మొదలైన వాటిని తొలగించడానికి మహిళా సభవంటి స్వచ్ఛంద సేవాసంస్థలు తమ కార్యకలాపాలను గ్రామీణప్రాంతాలకు విస్తరింప చేయాలని శ్రీ బి. ఎస్. మూర్తి విజ్ఞప్తిచేసారు.

మహిళా సంక్షేమ డైరెక్టరు రాజ్యంసిన్హా కామారెడ్డి సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 5

మహిళా సంక్షేమ డైరెక్టర్ శ్రీమతి రాజ్యంసిన్హా నిజామాబాద్ పర్యటిస్తున్న సందర్భంలో కామారెడ్డిని సందర్శించారు.

ఈ సందర్భంగా కామారెడ్డి "శిశుమందిరము"లో సర్పించ్ డాక్టర్ ఇ. నర్సారెడ్డి అధ్యక్షతన సభ ఏర్పాటు చేసారు.

జిల్లా మహిళా సంక్షేమాధికారి శ్రీమతి ఎన్. లలిత అతిథులకుస్వాగతం చెప్పారు. శ్రీమతి లక్ష్మీ వాసన్ వార్షిక నివేదికను చదివారు.

నిరాధారులైన మహిళలకొరకు,అనాథల సంక్షేమం కొరకు, శిశుమందిరాల నిర్మాణంకొరకు మహిళాసంక్షేమసంస్థ నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గూర్చి క్లుప్తంగా తన ప్రసంగంలో శ్రీమతి రాజ్యంసిన్హా వివరించారు

వెంకటాపూర్‌కు విద్యుత్ సరఫరా

మెదక్, ఫిబ్రవరి 5

మెదక్ జిల్లా రామాయంపేట సమితి బ్లాక్‌లోని వెంకటాపూరు గ్రామానికి కల్పించిన విద్యుచ్ఛక్తి సరఫరా పథకాన్యానికి రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ యం టి. రాజు గత నెల 30 న ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో రాష్ట్ర ఆరికి పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు, అడిషనల్ చీఫ్ సెక్రటరీలు. సభలో మెదక్ కలెక్టర్ శ్రీ చక్రవర్తి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ యం. కొండల్ రెడ్డి ప్రసంగించారు. గ్రామ సర్పంచ్ శ్రీ రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేసారు

అస్సామ్ నాగారాష్ట్ర సరిహద్దు వివాదం

కేంద్ర జోక్యానికై విజ్ఞప్తి

షిల్లాంగ్ ఫిబ్రవరి 5 (యు. ఎన్. ఐ)

నాగారాష్ట్రంతో కల సరిహద్దు వివాదంపై ప్రధాని ఇందిరాగాంధీకీ హోమ్ మంత్రి చవాన్‌కు అస్సామ్ రెవెన్యూ మంత్రి మహేంద్ర మోహన్ చౌదరి తమ ప్రభుత్వవిజ్ఞప్తిని వివరించారు.

అస్సామ్ నాగానాష్ట్ర సరిహద్దు వివాద పరిష్కారానికి జోక్యంచేసుకోవాలని కూడా వారు కోరారు

డెసోయ్‌లోను ప్రాంతంతో సహా సిబ్‌సాగర్ జిల్లాలోని రిజర్వ్ అడవుల ప్రాంతం తమకే చెందాలని ప్రధానికీ కేంద్ర హోమ్‌మంత్రికీ వేర్వేరుగా పంపిన టెలిగ్రాములలో ఆయన పేర్కొన్నారు.

ఇరు రాష్ట్రాల మధ్య అధికారుల స్థాయిలో జరిగిన చర్చలు ఫలించ లేదని ఆయన చెప్పారు.

పాలెం యువజన సంఘ ఎన్నికలు

పాలెం, ఫిబ్రవరి 5

పాలెం గ్రామంలోని యువజనసంఘ వారికి ఎన్నికలు ఇటీవల జరిగాయి. కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ ఎమ్. సి. గుప్త, ఉపాధ్యక్షుడు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రమౌళి, సహాయ కార్యదర్శి శ్రీ బి కృష్ణారెడ్డి, కోశాధికారి శ్రీ కె కృష్ణయ్య. సభ్యులు: శ్రీయుతులు ఎన్. పరిణామములు, బి శేఖర్ రెడ్డి బి. నాగభూషణరెడ్డి, కె. రాములు, బి. మాణిక్యం, వి. నరసింహమూర్తి.

చైనాతో సంబంధాల పునరుద్ధరణకు జకార్తా యత్నాలు

జకార్తా, ఫిబ్రవరి 5 (రాయిటర్)

చైనాతో దౌత్యసంబంధాలను పునరుద్ధరించుకొనే అవకాశాలను ఇండోనీషియా పరిశీలిస్తున్నట్టు అభిజ్ఞవర్గాల వారు తెలిపారు.

పెకింగ్ వైఖరి తెలుసుకోవడానికి పాకిస్తాన్ హేగ్ లలోని చైనీస్ దౌత్యాధికారులతో సూచన ప్రాయంగా ఈ విషయాన్ని ఇండోనీషియా ప్రస్తావించినట్టు ఆ వర్గాల వారు చెప్పారు

చాలిహా పదవీ విరమణకు కేంద్రం సమ్మతించే సూచన

షిల్లాంగ్, ఫిబ్రవరి 5 (పి టి.ఐ)

ఆరోగ్యం సరిగా లేనందువల్ల అస్సామ్ ముఖ్యమంత్రి పదవి నుండి శ్రీ బి. పి. చాలిహా తప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నుండి అనుమతి లభించవచ్చని తెలుస్తున్నది.

అస్సామ్ పి.సి.సి అధ్యక్షుడైన శ్రీ బి. సి. భగవతితో సంప్రదించిన అనంతరం త్వరలో ఈ విషయంపై నిర్ణయం గైకొనవచ్చిని అభిజ్ఞ వర్గాల వారు తెలిపారు.

8న విజయవాడలో రాష్ట్ర జవుళివ్యాపారుల మహాసభ

విజయవాడ ఫిబ్రవరి 5

రాష్ట్ర జవుళీ వ్యాపారస్థుల మహాసభ ఈనెల 8 వ తేదీ మధ్యాహ్నం ఇక్కడ బట్టలవర్తక సంఘ రజతోత్సవ భవనంలో జరుగుతుంది. పైనాన్సుకమిషన్ సిఫార్సులపట్ల వ్యతిరేకత ప్రకటించడానికై ఈ సభను ఏర్పాటుచేసినట్టు విజయవాడ బట్టలవర్తక సంఘ కార్యదర్శి శ్రీ వెల్లంకొండ వెంకటేశ్వర్లు ఒక ప్రకటన చేసారు

పడగళ్ళ వానవల్ల పంటలు నష్టపోయిన రైతులతో కలెక్టర్ చర్చలు

నర్సాపూర్, ఫిబ్రవరి 5

మెదక్ కలెక్టర్ శ్రీ చక్రవర్తి గత నెల 24న చెన్నాపూర్ కువచ్చి ఇటీవలి పడగళ్ళవాన వలితంగా నష్టపడిన గ్రామాల రైతులతో చర్చలు జరిపారు. ఆయన పడగళ్ళ వానవల్ల నష్టమైన పైర్ల శాంపిళ్ళను సేకరించారు.

తాండూరులో భాగవత పురాణ కాలక్షేపం

వికారాబాద్, ఫిబ్రవరి 5

తాండూరులో కొత్తపేటలోని శ్రీనగరేశ్వరి ఆలయంలో ఈ నెల 9వ తేదీనుండి 23వ తేదీవరకు శ్రీ కడుసుంటి వెంకోబాచార్యులు శ్రీమద్భాగవతం పురాణకాలక్షేపం చేసారు. ఆఖరురోజున పూర్ణాహుతి జరుగుతుంది. పురాణకాలక్షేపం నిత్యం ఉదయం 9గంటలనుండి 11గంటలవరకు కొనసాగుతుంది.

కోటకొండ హైస్కూల్ విద్యార్థి సంఘం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5

కోటకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం వారికి ఎన్నికలు ఇటీవల జరిగాయి. కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు బి. దస్తప్ప, ఉపాధ్యక్షుడు సి. రామకిషయ్య, కార్యదర్శి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి ఎ. గోవిందు.

మలారెడ్డిపేట యంగ్ స్టార్క్లబ్ ఎన్నికలు

సిరిసిల్ల, ఫిబ్రవరి 5

సిరిసిల్లతాలూకా మల్లారెడ్డిపేట గ్రామంలో యంగ్ స్టార్ క్లబ్ ఎన్నికలు ఇటీవల జరిగాయి. కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు పి. జయప్రకాశరావు, ఉపాధ్యక్షుడు పి. లక్ష్మయ్య, కార్యదర్శి బి. సుధాకర్ రెడ్డి. కోశాధికారి బి. బాల్ రాజు.

రాజస్థాన్ యూనివర్సిటీ హాస్టల్ పై ప్రత్యర్థి వర్గం విద్యార్థుల సాయుధ దాడి

జైపూర్, ఫిబ్రవరి 5 (పి టి.ఐ)

రాజస్థాన్ యూనివర్సిటీ ఆవరణలోని హాస్టల్‌లో కొందరు విద్యార్థులపై మొన్న జరిగిన సాయుధదాడి సంఘటనను పురస్కరించుకొని, యూనివర్సిటీ క్రమశిక్షణా వ్యవహారాల కమిటీ పన్నెండుమంది విద్యార్థులను తక్షణం సస్పెండ్ చేసినది.

వెంటనే హాస్టల్ గదులు ఖాళీచేసి వెళ్ళిపోవాలని ఆ పన్నెండు మంది విద్యార్థులను ఆదేశించవలసినదిగా హాస్టల్ వార్డెన్లను, వివిధ శాఖాధిపతులను కమిటీ నిన్న కోరినది

గత మంగళవారం మధ్యాహ్నం పదిహేను ఇరవైమంది విద్యార్థులు—వారిలో ఒకరిపద్ద పిస్టల్ కూడా ఉన్నదనీ—లాఠీలు ఇనుపకడ్డీలు చేతిపట్టుకొని హాస్టల్‌పై దాడిచేసినట్టు చెబుతున్నారు. ప్రత్యర్థి వర్గంతో షేచీఏర్పడిన కారణంగా, ఆ విషయమే తాడో పేడో తేల్చుకోవాలని దాడికివచ్చారు. కొందరు స్కూటర్లమీద. ఇతరులు కారులోను హాస్టల్‌కువచ్చి, హాస్టల్ గదిలోవున్న ముగ్గురు విద్యార్థులపైదాడి జరిపారు.

దాడికి గురైన ముగ్గురు విద్యార్థులలో ఒకరు ఇప్పుడు అపస్మారస్థితిలో ఆస్పత్రిలో ఉన్నారు. అతనికి తలపై బలమైన గాయమైనది. తక్కిన ఇద్దరు విద్యార్థులుకూడా స్వల్పంగా గాయపడ్డారు.

రాజస్థాన్ కాలేజి విద్యార్థులు సమ్మె చేయడంతో నిన్న తరగతులు జరుగలేదు.

ఈనెల 20న తిరిగి చైనా, అమెరికాల మధ్య సమావేశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 (రాయిటరు)

అమెరికా-చైనాలమధ్యతిరిగిప్రారంభమైన చర్చలలో రెండవ సమావేశం ఈ నెల జరుగుతుందని అమెరికా దేశీయాంశాఖ నిన్న ప్రకటించింది.

ఈవిషయాన్ని పెకింగ్ దృవపరిచింది చైనా అమెరికాలమధ్య ఈనెల 20న జరగబోయే సమావేశం 136వది.

కొడంగల్‌లో మహిళా మండలి భవనానికి ప్రారంభోత్సవం

కొడంగల్, ఫిబ్రవరి 5

కొడంగల్‌లో భారతీయ మహిళా మండలి భవనానికి శ్రీమతి జయప్రదాదేవి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎ. సత్యమ్మ అధ్యక్షతన సభ జరిగింది.

భవన నిర్మాణానికై 2000 రూపాయలను విరాళంగా ఇచ్చిన శ్రీ విఠల్ గౌడ్‌కు శ్రీమతి అంబా భవాని కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలలో నివసిస్తున్న స్త్రీల సంక్షేమం కోసం పాడ్యమైంతి వరకు సహకరించడానికై మహిళలు ముందుకు రావాలని పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరెడ్డి అన్నారు.

26వ జనవరికి గల ప్రాముఖ్యతను గూర్చి శ్రీమతి ఎస్. రాజమణి ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీమతి ఇందిరమ్మ వందన సమర్పణ చేసారు.

పాలెం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5

నాగర్‌కర్నూలు తాలూకా పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 7 వ తేదీనుండి 16వ తేదీ వరకు జరుగుతాయి ఉత్సవాలు కొనసాగే 10 రోజులు నిత్యం శ్రీ స్వామివారికి త్రికాల దివ్యాలంకారములతో సహస్ర నామతులసీ కుంకుమార్చనలు సేవలు జరుగుతాయి. శ్రీవారి దేవస్థానంలో పురాణ శ్రవణం వేదాంత సాహిత్యోపన్యాసాలు భరతనాట్యం ప్రదర్శనాలు హరికథా కాలక్షేపాలు, వాగ్గాటనైపుణ్య సభలు సుప్రభాత పోటీలు క్రీడోత్సవాలు కొనసాగుతాయి.

గ్రాంధికభాషకు ప్రాచీన గంథాలలో తప్ప వ్యవహారంలో స్థానంలేదు

డాక్టర్ చేకూరి రామారావు స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5

"రాకెట్ వేగంతో ప్రపంచం శాస్త్రాభివృద్ధిని సాధిస్తుంటే ఇవేమీ పట్టకుండా అయ్యో గ్రాంధికమా అని పట్టుకు వేలాడటం పండితులు ఇకనైనా మానితే దేశానికే క్షేమం"అని ఉస్మానియా యూనివర్సిటీ భాషా శాస్త్ర విభాగంలో అధ్యాపకుడు డాక్టర్ చేకూరి రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల ఒకసభలో ఆచార్యదివాకర్ల వేంకటావధాని గ్రాంధికభాషను సమర్థిస్తూ చేసిన వాదనను విమర్శిస్తూ శ్రీ రామారావు ఈక్రింది ప్రకటనచేశారు

జనవరి 25న జరిగిన ఉపాధ్యాయ పండిత పరిషత్తుసభలో ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారిచ్చిన అధ్యక్షోపన్యాసం, ఆంధ్రభూమి జనవరి 30వ తేదీ సంచికలో అచ్చయింది. బహుశా అది పూర్తి ఉపన్యాసం కాకపోవచ్చు. వారు ఆ వేమాటలు ఉపయోగించ ఉండక పోవన్న "ఆంధ్రభూమి"లో భాష అదే కాకపోయినా-భావాలు సరిగ్గానే "రిపోర్టు" అయినయ్యనుకుంటాను

"వ్యావహారిక భాషావాదం భాషా భ్యున్నతికి గొడ్డలిపెట్టు" వంటిదన్న అభిప్రాయం అవధానిగారు వెల్లడించారు. ఇన్నాళ్ళ తరవాత గ్రాంధిక భాషను రక్షించటానికి అవధానిగారు కంకణం కట్టుకున్నారు. వ్యావహారిక భాషలాగే గ్రాంధిక భాష కూడా మనదే. దాన్ని రక్షించాల్సింది. భద్రపరచాల్సింది కాని దాని స్థానం పైన్సు చదువుకునే వాళ్ళ పుస్తకాల్లోకాదు. ప్రాంచీన గ్రంథాల్లో వ్యావహారిక భాషావాదంవల్ల నష్టాలు అవధానిగారి ఉపన్యాసంప్రకారం-ఇవి

1. వ్యావహారిక భాషా ప్రవాహ ప్రభావం విద్యార్థులలో గ్రాంధిక రచనను తుడిచి పారేస్తుంది.

2. వ్యావహారిక భాషలో రచనఅంటే విద్యార్థులలో గందరగోళమును, ప్రాంతీయ విభేదాన్ని సృష్టించడమే.

3. వ్యావహారికంలో వాక్యపుస్తకములు రచించితే ఆయాభాషలను బోధించుటకు ఉపాధ్యాయులు కూడా అవసరం లేని పరిస్థితి, ఉపాయి పండితుల అవసరము లేకుండా ఉండే స్థితి దాపురిస్తుంది"

పిరి ఈఆరోపణలకు ఇదే క్రమంలో నా సమాధానాలిస్తాను.

వ్యావహారిక భాషాప్రవాహ ప్రభావం విద్యార్థుల్లో గ్రాంధికరచననుతుడిచి వేస్తున్నది నిజమే మరి ఈభాషా ప్రవాహం లేకుండా చెయ్యటమెట్లా? మాటవరుసకి క్లాసుపుస్తకాల్లో లేకుండాచేస్తామనుకోండి మరి వార్తాపత్రికల్లో. సినిమాలలో రేడియోలో, అదునికసాహిత్యంలోఉన్న వ్యావహారిక భాషాప్రవాహం మాటేమిటి? దీన్ని ఆపాలంటే వాటిల్లోకూడా గ్రాంధిక భాషనేవాడాలని ప్రభుత్వం ఒకశాసంచేస్తే బాగుండిపోను అసలు గ్రాంధిక భాషలోనే మాట్లాడితేపోలా?

గ్రాంధిక భాషలో రాయడంవల్లనే విద్యార్థులకు అసలు తెలుగురాకుండా పోతున్నది. ఇవాళ విద్యార్థుల పరీక్షల్లో రాస్తున్నది గ్రాంధికమేనని అవధానిగారు గుండెమీద చెయ్యి వేసుకుని చెప్పగలరా? పండితులనుకుంటున్న వాళ్ళు రాసేది గ్రాంధికమని చెప్పటానికి వీల్లేదు. కొక్కొండ వారికి గ్రాంధికం రాదని వేదం వారిన్నారు. వేదం వారికి రాదని గిడుగువారు సాక్ష్యాలు చూపించారు. వీళ్ళకే రాని భాషని కుర్రాళ్ళనెత్తిన రుద్ది వాళ్ళకి ఇటు భాష రాకుండా, అటు పైన్సు రాకుండా చెడుగొట్టటమెందుకు? అసలు ఏది గ్రాంధిక భాషో ముందు సడిశెల్ని తేలుకోవాలండి. విద్యార్థులు గ్రాంధిక భాషకన్నా ముఖ్యమైనవన్నో నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఆధునిక యుగంలో ఇక వ్యావహారిక భాషలో రచన విద్యార్థుల్లో గందరగోళాన్ని ప్రాంతీయ విభేదాన్ని సృష్టిస్తుందనీ ఇంకోవాదం. అంటే పైన్సు పుస్తకాల్లో ఒక రకం భాష, తెలుగు విభాగంలో మరోభాష గాయాలంటే గందరగోళం సృష్టిస్తుందనీ అవధానిగారి అభిప్రాయం తెలుసు ఎకాడమీ వారు పైన్సు పుస్తకాల్లో వ్యావహారిక భాష వాడిందుకుగాని ఈ గందరగోళం వస్తుందని అవధానిగారి ఉద్దేశం. వారిన్న దాంట్లో నిజం లేకపోలేదు. దాని నివారణను మరిమూస్తుమే అన్ని పేపర్లలోనూ వ్యావహారికం రాయటానికి విద్యార్థుల్ని అనుమతిస్తే ఏ గందరగోళమూ ఉండదు.

రెండో అంశంలో అవధానిగారి నిస్సహాయత కనిపిస్తున్నది ఈ మధ్యనే వచ్చిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని సాకుగా తీసుకొని ప్రభుత్వాన్ని గ్రాంధిక భాషను అనుకూలంగా తిప్పకోవాలన్న దురాశకన్పిస్తున్నది. లేకపోతే వ్యావహారిక భాషలో రచన ప్రాంతీయ విభేదాన్ని సృష్టించడమేమిటి? ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా వ్యవహారిక భాషా ప్రవాహం ఆగదు. సందేహముంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రవాదాన్ని సమర్థించే పత్రికల్లో ఏ భాష వాడుకున్నారో అవధానిగారు చూడటం మంచిది.

మూడోవాదంలో కూడా కాస్త "రాజకీయం" తొంగిచూస్తున్నది. అంతా వ్యావహారికి రచనే అయితే తెలుగు పండితుల అవసరం పోతుందని అవధానిగారి భయం అంటే ఎవరికీ తెలియని కృతకభాషలో రచన చెయ్యాలని కుర్రవాళ్ళని శాసిస్తే ఉపాధ్యాయ పండితుల ఆధిక్యం రక్షితమవుతుందని పండితులకి హామీఇస్తున్నారు అవధానిగారు. భాషను ప్రాచీనమైనా, ఆధునికమైనా శాస్త్రదృష్టితో పరిశీలించే పండితుల అవసరం ఎప్పుడూ ఉంటుంది వ్యావహారికభాషలో రచన అంటే ప్రాచీనభాషలో ఉన్నరచనలను చదవవద్దని ఎవరూచెప్పరు. సాహిత్యాభిలాషులు నన్నయి, తిక్కనల రచనలు చదవకుండా ఎట్లాఉంటారు? విషయప్రధానమైన శాస్త్రాలను చదివేటప్పుడు ప్రాచీన భాషలోనే చదవాలని, రాయాలని ఆంక్ష పెడితే చదువుల్లో అభివృద్ధికుంటుపడుతుంది. భాష ఎట్లాగూ రాదు. విషయమూ రాకుండా పోతుంది.

రాకెట్ వేగంతో ప్రపంచం శాస్త్రాభివృద్ధిని సాధిస్తుంటే ఇవేమీ పట్టకుండా అయ్యో గ్రాంధికమా అని పట్టుకు వేలాడటం పండితులు ఇకనైనా మానితే దేశానికే క్షేమం.

తెలంగాణ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 5

తెలంగాణా డిప్లోమా ఇంజినీర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవలజరిగింది. నూతన సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ చీటిరాల నరసింహులు, ఉపాధ్యక్షులు శ్రీ డి. పాండురంగస్వామి, శ్రీ వి. సీతారాములు,

ప్రధానకార్యదర్శి శ్రీ పి. జగదీశ్వరిరావు, కార్యదర్శులు శ్రీ డి. నరసింహులు, శ్రీ బి జనార్ధన్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ వి. అనంతిరాములు

పంచాయత్‌సమితి రామాయంపేట

మెదక్ జిల్లా

షార్ట్‌టెండర్ నోటీస్

రామాయంపేట పంచాయత్ సమితికి మిస్టు బౌలర్ (10) సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు దిగువ తెల్పినవారికి 10-2-70 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలకు అందజేయవలెను. డెలివరీ: ఎఫ్. ఓ. ఆర్. రామాయంపేట ప్రకారం వుండవలెను. ఆర్డరుఇచ్చిన తేదీనుండి వారంరోజులలోపుకంపెనీలు వస్తువులను సరఫరాచేయగలిగి వుండవలెను. టెండర్లు ఆదేరోజు సాయంత్రం 4-00 గంటలకు దిగువ తెల్పినవారుగాని లేదా ఆమోదం పొందిన అధికారిగాని తెరుస్తారు. ఏ కారణము చూపక ఏటెండరయిన లేదా అన్ని టెండర్లు రద్దుపరచుటకు దిగువ తెల్పినవారు హక్కుగలిగి వున్నారు. పంపే సీల్డు టెండర్లపైన "మిస్టుబౌల్స్ సరఫరాకు టెండర్లు" వ్రాసిపంపవలెను.

(సం) బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

రామాయంపేట.

వేలం నోటీసు

శ్రీ డి. నర్సయ్య మరియు శ్రీ ఎ. మల్లయ్యపద్దనుండి కొనవలసిన ఆబ్కారి రికుముకొరకు.

పైనుదహరించిన వారి సం॥ 1968.69 ఆబ్కారిఖాతాలో కిల్లుడుకణములు యొక్క అప్పులు చెల్లించనందున ఈ క్రింద నుదహరించబడిన లారీలను జప్తుచేయబడినవి. ఇట్టి లారీలను తేది 7-2-1970 న 1 గంటకు మద్యపాన శాఖాధికారి కార్యాలయము నల్లగొండలో వేలము వేయబడును. మొత్తము లారీలు నడమ పరిస్థితిలో యున్నవి. వేలములో పాల్గొన కోరువారు లారీలను వేలము తేదీలోగా పైనుదహరించిన కార్యాలయముపనిచేయు వేళలలో చూచుకొనగలరు.

తెయూరు చేయబడిన

సంవత్సరము	రిజిస్ట్రేషన్	బరువు
1 డాడ్జ్ (డీజిల్) (అసెంబ్లు)	ఎ. పి. ఆర్ — 481	3397కిలో
2. జెడ్ ఫోర్డ్ (డీజిల్) 1963	ఎ.పి.ఎల్ — 1312	3960కిలో

అసిస్టెంట్ కలక్టర్

నల్లగొండ ఆబ్కారి

పురపాలక సంఘము బోధన్

ప్రకటన

(1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము ననుసరించి)

1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 83,87లను అనుసరించి, బోధన్ మున్సిపల్ కౌన్సిల్ తేదీ27-1-1970 నెం.179వ తీర్మానములో బోధన్ మునిసిపల్ సరిహద్దులలో, కట్టడములు మరియు కిట్టడములచే ఆక్రమించు, లేదా అనుకొనియున్న లేదా చేర్చబడిన స్థలములపై 1-4-1970 నుండి ప్రతి సంవత్సరమునకు ఈ క్రింది విధముగా ఆస్తిపన్ను విధించుటకు ప్రతిపాదించబడినది.

ప్రకటన చేయబడిన నెల గోజులలోగా ఆక్షేపణలు పున్నయెడల కౌన్సిలు పరిశీలనార్థము తెలుపవలసినది.

ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 85 (2) (ఎ) (బి), సెక్షను క్రింద స్వంతదారుడు తానే స్వయముగా ఆక్రమించుకొని లేదా అద్దెకు యివ్వబడిన కట్టడములు మరియు కట్టడములచే ఆక్రమించబడు లేదా అనుకొనియున్న స్థలముల మూలధనపు విలువపై లేదా అద్దె విలువపై, సెక్షన్ 85 (3) (ఎ) క్రింద ఖాళీ స్థలములైనను ఈ క్రింది సూచించబడిన శ్రేణుల చెట్ల ప్రకారము ఆస్తిపన్ను విధింపబడును.

మూలధనపు విలువ శ్రేణులపై లేక సాంవత్సరికి అద్దె విలువపై ప్రతి 100 రూపాలకు సంవత్సరానికి ఒకటింపికి ఆస్తిపన్ను విధింపు.

పన్ను వివరములు	మూలధనపు విలువపై			సాంవత్సరిక అద్దె విలువపై		
	కట్టడములపై			ఖాళీ స్థలములపై		
	1వ శ్రేణి	2వ శ్రేణి	3వ శ్రేణి	1వ శ్రేణి	2వ శ్రేణి	3వ శ్రేణి
1. సాధారణ పన్నులు	0 50	0 56	0 60	0 35	10 00	11.00	13.00
2. సాధారణ విద్యపన్ను	0.15	0 16	0 20	0.15	3.00	3.30	3 50
3. గుడుగుడిపన్ను	0.05	0.08	0 10	0 10	1.00	1.10	1.50
4. దోడ్డి పన్ను	0 15	0.20	0 30	0 10	3 00	3 30	3.50
5. దీపపు పన్ను	0 15	0.20	0.30	0 05	3.00	3 30	3.50
6 విద్యా పన్ను	—	—	—				
మొత్తం బాకీ:	1.00	1 20	1 50	0 75	20 00	22 00	25.00

నోటు:- ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము సెక్షను 85 (3)ను అనుసరించి మూలధనపు విలువ రు 400లు మించని మరియు సాంవత్సరిక అద్దె విలువ రు. 36లు మించని యెడల పై సూచించిన పన్ను మినహాయించబడును కాని పరిస్థితి మినహాయింపునకు సదరు ఆస్తిని ఆక్రమించి నివసించబడిన ఎలాంటి యిళ్ళు కట్టడములు కాని స్థలము కాదు కలిగి యుండరాదు. మరియు నృత్తి పన్ను ఆదాయపుపన్ను చట్టంచే వర్తించకూడదు

కాలాన్ని గుణించి సవరణ చేయబడు 1960వ సంవత్సర ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ చట్ట

వేలము నోటీసు

3-2-1970

ఇందుమూలముగా అందరికి తెలియజేయునదేమనగా భారతి హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, రామచంద్రాపురం, హైదరాబాద్ -32, సివిల్ మెయింటెనెన్సు కార్యాలయమునందు 16-2-1970 తేదీ ఉదయం 10 గంటలకు 4000 పరిగడ్డి మోపులు (సుమారు 100 టన్నులు) జోనల్ ఇంజనీరు (సి) గారిచే గాని లేక వారి అనుమతి పొందిన ప్రతినిధిచే గాని వేలము వేయబడును. ఇందు పాల్గొనదలచినవారు ఇతర వివరములకు, ఎగిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ మెయింటెనెన్సు (టౌనుషిప్)ను సంప్రదించవలెను.

నం. జోనల్ ఇంజనీరు

భారతి హెవీ ఎలక్ట్రికల్స్ లి;

హైదరాబాద్ -32

ఉస్మానియా యూనివర్సిటీహాస్టల్స్

టెండర్ నోటీస్

హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్స్ అండ్ మెస్‌కు అనుమతించిన తేదీనుండి (8) నెలల కాలానికి వంట చెరకు (పగుల గొట్టిన ఎండు కట్టెలు సాధారకు సీల్డు టెండర్లు దిగువ తెల్పిన వారికి 12-2-1970 తేదీ లోపు ఉ: 10-30 నుండి 4-30 మధ్యన అందజేయవలెను.

సరఫరా నిబంధనలతో నల టెండర్ ఫారాలు చీఫ్ వార్డెన్ కార్యాలయం: హాస్టల్స్ అండ్ మెస్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ -7 నుండి రు: 3/- నేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యూనివర్సిటీ బ్రాంచీ-హైదరాబాద్ -7 లో చెల్లించి చలాన్ పంపి పొందవచ్చును.

(బి. కిషన్‌రావు)
చీఫ్ వార్డెన్

తంతి తపాలాశాఖ

విజయవాడలో రెండు ప్రొఫాబికేటెడ్ మెటల్ హట్స్ సరఫరాచేసి ఏర్పాటు చేయుటకు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు. స్పెసిఫికేషన్లు ప్లాన్లతో నల టెండర్ ఫారాలు డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్స్, మైక్రోవేవ్ ప్రాజెక్టు, 3-6-106 హిమాయత్ నగర్, హైదరాబాద్ -29నుండి పొందవచ్చును. టెండర్లు 20-2-1970 తేదీ మధ్యాహ్నం 17.00 గంటల వరకు తీసుకొని, డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్స్ (ఎమ్/డబ్ల్యు)హైదరాబాద్ వారుగాని లేదా వారి నామినీచే గాని తదుపరి రోజు(21-2-70)ఉదయం 11.00 గంటలకు తెరుస్తారు. టెండర్లి వెంట రు: 250/-లు బ్యాంకు డ్రాఫ్టు ఎకౌంట్స్ ఆఫీసర్ మైక్రోవేవ్ ప్రాజెక్టు హైదరాబాద్ -29 వారి పేర ధరావతుగా చెల్లింపవలెను. టెండర్లు శ్రీ ఎమ్. రాజగోపాల్ రావు, డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, మైక్రోవేవ్ ప్రాజెక్టు, 3-6-106 హిమాయత్ నగర్, హైదరాబాద్ చిరునామా పేర్కొని కవరుపై "ప్రొఫాబికేటెడ్ మెటల్ హట్స్ సరఫరా, ఏర్పాటుకు టెండర్లు" అని వ్రాసి పంపవలెను.

DAVP-710 (727)/69

రీజనల్ రీసర్చ్ లేబరోటరీ

(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్)

హైదరాబాద్ -9. ఆ.ప్ర.

టెండర్ నోటీస్

1970 సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ఒక సంవత్సరానికి దిగువ తెల్పిన లోడింగ్, రవాణా అన్‌లోడింగ్ పనికి గాను సి.పి.డబ్ల్యు.డి., ఎమ్ ఇ ఎస్, రైల్వేలచే ఆమోదించి, రిజిస్టరయిన ప్రముఖ రవాణా కంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

(1) మూలాలి రైల్వేస్టేషన్ నుండి లేబరోటరీ ఆవరణకు బొగ్గు.

(2) లేబరోటరీ నుండి హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని కొనుగోలు దారులకు కోల్ సైట్/బ్రికోక్.

(3) లేబరోటరీ నుండి సికింద్రాబాద్‌లోని రైల్వే వ్యాగన్‌లో కోల్ సైట్/బ్రికోక్/తారు-పిచ్ లోడింగ్.

టెండర్ ఫారాలు ఖరీదు రూ. 2/- చెల్లించి కొనుటకు ఆఖరు తేది 21-2-1970 పూరి చేసిన టెండర్ ఫారాలు 23-2-1970 మధ్యాహ్నం 3-00 గంటలవరకు తీసుకొని హాజరయ్యే టెండరుదారుల సమక్షంలో అదే రోజు మధ్యాహ్నం 3-30 లకు తెరుస్తారు. పూరి వివరాలు లేబరోటరీ ఆఫీసు నుండి పొందవచ్చు.

(సం) ఎడిమినిస్ట్రేటివ్ ఆఫీసరు
రీజనల్ రీసర్చ్ లేబరోటరీ
హైదరాబాద్ -9

(SABA)

రష్యా అడ్డుచెప్పినా ఆయుధ సరఫరా

ఇజ్రాయిల్ విషయంలో అమెరికా వైఖరిపై నిక్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 (రాయిటర్)

రష్యా అభ్యంతరం చెప్పినప్పటికీ అవసరమైతే ఇజ్రాయిల్‌కు సైనిక సహాయం హెచ్చించగలమనిసోవియట్ ప్రధానికి వ్రాసిన లేఖలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ స్పష్టంచేసినట్టు అధికారి వర్గాలవారు చెప్పారు.

పశ్చిమ యూరియాలోని ఇరుపక్షాల సైనిక శక్తి సమస్థాయిలో ఉండేట్టు చూసే నిమిత్తం సహాయం అందజేసే విషయంపై నిక్సన్ ఆ ప్రకటన చేసారు

సోవియట్ ప్రధాని కోసిగిన్ ఇటీవల వ్రాసిన లేఖకు సమాధానంగా నిక్సన్ ఈ లేఖ వ్రాసారు.

ఇజ్రాయిల్‌కు అమెరికా సైనిక సహాయం అందజేయడమే పశ్చిమాసియాలో ఉద్రిక్తత తీవ్రంకావడానికీ, ఇజ్రాయిల్ ప్రమాదానికి దాడులు అధికం కావడానికి కారణమని రష్యాచేసిన ఆరోపణను నిక్సన్ ఖండించారు.

ఉద్రిక్తత సడలించే నిమిత్తం పశ్చిమాసియాను సరఫరాచేసే ఆయుధాలపై పరిమితి విధించాలని కోసిగిన్‌కు నిక్సన్ ప్రతిపాదన చేసారు.

ఇజ్రాయిల్ వైఖరి

జెరుసలేమ్: పశ్చిమాసియాలో ఉద్రిక్తత తీవ్రం కావడంపట్ల రష్యా ఆందోళన చెందుతుంటే 1967 లో కుదుర్చుకున్న పోరాట విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండేట్టు ఈజిప్టును ఒప్పించడం మంచిదని ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి ఎబిన్ నిన్న జెరూసలెం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రధాని ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

డానికి ఇంజనీర్లే పాటుపడాలనికోరుతూ అటు ప్రజలు. ఇటు తమ క్రింద పని చేసేసిబ్బందిలో సజీవంగా ప్రచారం చేయాలని ఆమె సూచించారు.

ఇంజనీర్లు ప్రాజెక్టులను నిర్మించాలి వాటి అంతికన్న ముఖ్యమైన అంశం ఏమిటనగా, అభివృద్ధికృషిలో పాల్గొంటున్నామనే అభిప్రాయాన్ని వారు సృష్టించాలని ప్రధాని చెప్పారు

ఇంజనీరు నిత్యజీవితంలో దేశానికి సేవ చేస్తున్నామని చెబుతూ, ఈనాడు వివిధ రంగాలలో కనిపిస్తున్న అభివృద్ధి వారి కృషిఫలితమేనని ప్రధాని జోహార్లుఅర్పించారు.

బలహీనతల తొలగింపు

దేశంలో అన్ని ప్రాంతాలు, సమాజంలో అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందే విధంగా కృషి జరగాలని ఆమె నొక్కి చెబుతూ, అభివృద్ధి, అధునీకరణ అన్నవి కేవలం కొత్త పరిశ్రమల స్థాపనతో సిద్ధించేవి కాదని హెచ్చరించారు సమాజంలో బలహీనతలేమిటో గుర్తించి వాటిని అధిగమించడం ముఖ్యావసరమనీ, ప్రత్యేకంగా శ్రద్ధ చూపవలసిన రంగాలకు ఇతోధికంగా నిపుణులను మళ్ళించి, అభివృద్ధి కార్యక్రమాలు మామూలుగా కొనసాగే స్థాయికి తీసుకురావాలని సూచించారు.

పాత తప్పులను సరిదిద్దుకోవడమన్నది అభివృద్ధికృషిలో ఒకభాగంగా ఉండాలనీ, ఆ పనిని విస్మరించినట్లయితే మున్ముందు అభివృద్ధి కృషికే ముప్పు ఏర్పడుతుందని శ్రీమతి ఇందిరా గాంధీ హెచ్చరించారు.

నాలుగవప్రణాళిక లక్ష్యాలు

వర్గాలమధ్య, ప్రాంతాల మధ్య అసమానతలను తొలగించడం నాలుగవ ప్రణాళిక మౌలిక ఆశయాలలో ఒకటనీ, స్వయంకృషి లక్ష్యంవైపు పురోగమించడం మరొక ఆశయమని ప్రధాని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపట్ల ఇతోధిక శ్రద్ధ వహించాలని ఇంజనీర్లకు విజ్ఞప్తిచేస్తూ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి అవసరమేకాని, గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల మధ్య ఇప్పుడున్న ఆర్థిక అసమానతలను తొలగించడం ముఖ్యావసరమని ప్రధానిపేర్కొన్నారు

విమానాశ్రయంలో స్వాగతం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పశ్చిమబెంగాల్‌లో మూడు రోజుల పర్యటనకై ఢిల్లీనుండి ప్రత్యేక విమానములో కలకత్తా చేరినపుడు, దమ్‌దమ్ విమానాశ్రయంలో పశ్చిమ బంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎన్. ధావన్, ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, అధికార కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆమెకు స్వాగతం చెప్పారు.

కలకత్తాతూర్పు ప్రాంతంలో అశ్వనీకుమార్ స్మారక మందిరానికి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు శంకుస్థాపన జరిపారు ఆ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ, అశ్వనీకుమార్ దత్తా అధునికి కాలంలో భారతదేశంలో జన్మించిన ప్రముఖ నాయకులలో ఒకరని జోహారు అర్పించారు అశ్వనీకుమార్ దత్తా సాంతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారనీ, సాంఘిక, విద్యారంగాల అభ్యున్నతికి విశేషంగా పాటుపడ్డారని శ్రీమతి ఇందిరాగాంధీ గుర్తుచేసారు.

జూబీనగరం యువజన మండలి

కరీంనగర్, ఫిబ్రవరి 5

కరీంనగర్ పంచాయితి సమితిలోని జూబీనగర్ గ్రామంలో బాపూజీయువజన మండలి ఇటీవల యెలబోతాం ఉపసర్పంచ్ శ్రీ కట్ల రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశమై కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ బొద్దుల కనకేశకు, ఉపాధ్యక్షుడు శ్రీ బొదుల గోమస్వామి, కార్యదర్శి శ్రీ బొద్దుల నారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ రామస్వామి, సభ్యులు శ్రీయుతులు సమ్మెట సదాశివ, డి. మల్లేశం, సుద్దాల రాజిరెడ్డి, సుద్దాల వెంకటగౌడు, దాసరి సర్వయ్య, ఎమ్. వెంకటి, జటంగి వెంకట్రాజు.

సలహాదారులు: శ్రీయుతులు ఎమి రెడ్డి లక్ష్మారెడ్డి, సర్పంచ్ చల్లవీరారెడ్డి, ఉపసర్పంచ్ కట్ల రాజిరెడ్డి, పోలు మల్లయ్య, బొదుల బుచ్చయ్య.

వికారాబాద్‌లో గాంధీ సెంటెనరీ హాల్ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, ఫిబ్రవరి 5

జిల్లా గ్రంథాలయ సంస్థ వికారాబాద్‌లో నిర్మించిన గాంధీ సెంటెనరీ హాలును రాష్ట్రవిద్యాశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ యం. వి. రాజగోపాల్ ఇటీవల ప్రారంభోత్సవం చేసారు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల అభివృద్ధికై ప్రభుత్వం 21 లక్షలను మ్యాచింగ్ గ్రాంటుగా మంజూరు చేసింది. గ్రంథాలయ ఉద్యమం లక్ష్యాలు ఆశయాలను జిల్లాలో కొనసాగిన ఉద్యమ కార్యకలాపాలను ఆయన సాధించిన ప్రగతిని వివరించారు. విద్యారంగంలో వికారాబాదు సాధించిన అభివృద్ధిని శ్రీ రాజగోపాల్ ప్రస్తుతించారు పౌర గ్రంథాలయాలశాఖ డైరెక్టర్ అబ్దుల్ మహమ్మద్ ప్రసంగిస్తూ హైదరాబాద్ జిల్లాలో 18 శాఖా గ్రంథాలయాలు 330 గ్రామీణ గ్రంథాలయాలు పని చేస్తున్నాయన్నారు సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. భోజ్ రెడ్డి అధ్యక్షత వహించగా మహాత్మా గాంధీశతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ హాలును నిర్మించడ మైందన్నారు దీనికి గాంధీ సెంటెనరీ హాలుగా నామకరణం చేయడానికి జిల్లా గ్రంథాలయ సంఘం నిశ్చయించిందన్నారు. రాష్ట్ర గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు కోదాటి నారాయణరావు ప్రసంగించారు. శ్రీ పి జగన్నాథరెడ్డి వందన సమర్పణ చేసారు.

సభకు హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు బి వెంకట్రామారావు, పాతూరు నాగభూషణం, ఆర్. డి. వొ. శ్రీ నివాసన్, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ చిన్నకృష్ణయ్య శ్రీ శివలింగరావు దేశ్‌ముఖ్, బి.డి.వొ. శ్రీరామమూర్తి పర్వతవర్ధన్ శర్మ, సి. విశ్వనాథం తహసిల్దార్ బి. జోన్స్ ప్రభృతులు కలరు.

హైస్కూలులో తరగతి తరగతులు

వికారాబాదు హైస్కూలు ఆవరణలో కొత్తగానిర్మించిన మూడునూతన తరగతి గదులను విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ యం వి రాజగోపాల్ ప్రారంభోత్సవం చేసారు ఈ కార్యక్రమానికి శ్రీ యం. భోజ్ రెడ్డి అధ్యక్షత వహించారు.

నేపాల్‌లో పాకిస్తాన్ మతసంస్థల కుచేష్టలు

ఖాట్మండు పత్రికల నిరసన

ఖాట్మండు, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

పాకిస్తాన్‌లోని మతసంస్థలు "ప్రమాదకరమైన తమ కార్యకలాపాలను" నేపాల్‌కు విస్తరింపచేయడానికీ, నేపాల్‌లో రహస్యశాఖలను నెలకొల్పడానికి సాగిస్తున్న యత్నాలపట్ల నేపాలులోని ప్రముఖ దినపత్రికలు ఆగ్రహం తీవ్ర ఆందోళన వెలిబుచ్చాయి.

భారత-నేపాల్ సంబంధాలనై పాకిస్తాన్ రేడియో, పెకింగ్ రేడియో నిరవధికంగా దుష్ప్రచారంకొనసాగిస్తున్నందుకు కూడా "స్వతంత్ర సమాచార్", "ఆరతి", "దైనిక్ నేపాల్" అనే మూడు పత్రికలు నిరసనప్రకటించాయి.

లాహోర్‌లోని ఒకానొక ముస్లిమ్ మత సంస్థ కన్వీనర్ అబ్దుల్ ముస్నాన్ ఖలీఫా ఇటీవల నేపాల్ వచ్చాడనీ, ఇక్కడ ముస్లిం మత సంస్థనొకదానిని రహస్యంగా నెలకొల్పడానికై ప్రతిమూడు సామాల కొకపర్యాయం తాను నేపాల్‌కు రాదలచినట్లు తెలిపాడని "స్వతంత్ర సమాచార్" పత్రిక నిన్నటి సంచికలో ఒక వార్త ప్రచురించినది.

తమ సంస్థవంటి సంస్థను ఇక్కడ నెలకొల్పడానికై లాహోర్ నుండి ముస్లిం మత సంస్థ ప్రతినిధులు కొందరు ఇటీవల నేపాల్ వచ్చినట్లు "దైనిక్ నేపాల్" పత్రిక కూడా ఈ వారం ప్రారంభంలో సంపాదకీయ వ్యాసంలో పేర్కొన్నది. ఆ ప్రతినిధులు ఇక్కడ రెండు రాయబారి కార్యాలయాల సహాయం కోరారని కూడా ఆ పత్రిక వ్రాసినది. వారు సహాయం అర్థించిన రాయబారికార్యాలయాలు పాకిస్తాన్, చైనా రాయబారి కార్యాలయాలని భావిస్తున్నారు.

నేపాల్‌లోని పాకిస్తాన్ రాయబారి అబ్దుల్ రౌఫ్‌ఖాన్, పాకిస్తాన్ మత సంస్థల శాఖలను ఇక్కడ ఏర్పాటు చేయడంకోసం మతశక్తులతో ఇటీవల సంప్రతింపులు సాగించారని "దైనిక్ నేపాల్" "ఆరతి" అనే రెండు పత్రికలు ఆక్షేపించాయి.

11న సి.బి. గుప్త మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానంచర్చ

లక్నో, ఫిబ్రవరి 5 (పి. టి. ఐ)

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్త నాయకత్వాన ఉన్న మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం ఈ నెల 11 న విధాన సభ సమావేశం ప్రారంభమైనపుడు చర్చకు వస్తుందని తెలుస్తున్నది

బి. కె. డి. పేజస్టేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ శివరాజ్ సింగ్ ఈ తీర్మానికి నోటీసు ఇచ్చారు.

1970-71 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను ఈ నెల 20 న విధాన సభకు సమర్పిస్తారు.

పామర్రులో కవిరాజువర్ధంతి

పామర్రు, ఫిబ్రవరి 5

భారతీసమితి ఆధ్వర్యాన ఇటీవల పామర్రులో కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరి వర్ధంత్యుత్సవం జరిగింది.

డాక్టర్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ టి. వీరాంజనేయులు ప్రారంభచేసారు.

శ్రీయుతులు ఘంటసాల వెంకటపిచ్చయ్య, కోటంటి దుర్గామల్లికార్జునరావు, టి. వీరాంజనేయులు కవిరాజు సంఘసంస్కారపరాయణత్వం గురించి ప్రసంగించారు.

స్వతంత్ర జీవనోపాధికై యువజనులకు తోడ్పాటు

గుజరాత్‌గవర్నర్ శ్రీమన్నారాయణ్ సూచన

జబల్పూర్, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

ఎక్కడో ఉద్యోగాలకై ఆరాట పడడానికి మరుగా, ఉత్పాదనాత్మకమైన స్వీయ కృషిపై తమ జీవనోపాధికి విద్యావంతులైన యువజనులు ఆధారపడి ఉండే రీతిలో విద్యావిధానాన్ని సంస్కరించాలని గుజరాత్ గవర్నర్ శ్రీమన్నారాయణ్ నేడిక్కడ సూచించారు.

జబల్పూర్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, స్వతంత్ర జీవనాన్ని కాంక్షిస్తూ, ఉత్పాదనాత్మక వ్యాపారం ఏర్పరచుకోదలచిన విద్యావంతులైన యువజనులందరికీ సహాయ ప్రోత్సాహాలను లభింపచేయాలని ఆకాంక్షించారు వారికి రుణాలివ్వడం తదితరాలు సౌకర్యాలు కల్పించడంద్వారా ప్రభుత్వం తోడ్పడాలని ఆయన అన్నారు.

విద్యావంతులైన యువజనులలో నిరుద్యోగం ప్రబలడంపట్ల ఆందోళన ప్రకటిస్తూ, ఆయా కోర్సులు చదివిన వారంతా మంది అవసరం అనే ప్రాతిపదికపై యూనివర్సిటీలలోని వివిధ కోర్సులలో చేర్చుకొనే వారి సంఖ్యను పరిమితం చేయాలని ఆయన సూచించారు.

అవసరానికన్నా ఎక్కువ మంది విద్యావంతులైన యువజనులుండడంవల్ల నిరాశా పూరిత వాతావరణం ఏర్పడగలదనీ, దేశానికి సమాజానికీ అది ప్రమాదకరమనీ ఆయన హెచ్చరిక చేశారు.

ఉత్పాదనాత్మకమైన శ్రమను అలవరుచుకొని, స్వయం పోషకత్వాన్ని విద్యార్థులు సాధించుకోవడం బేసిక్ విద్యావిధానం ద్వారా సాధ్యపడగలదని గాంధీజీ ఆశించినట్లు ఆయన పేర్కొన్నారు.

భారీ ఎత్తున బేసిక్ విద్యాపద్ధతిని ప్రవేశపెట్టకపోవడం దురదృష్టకరం కేవలం గ్రంథాధ్యయనపరమైన పాత విద్యావిధానమే కొనసాగుతున్నది.

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం అనే ఆదర్శాలకోసం కృషి చేయవలసిందిగా ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు

సెక్యులరిజం అంటే మతరాహిత్యం అనే అపోహ ఉన్నది. సెక్యులరిజం అంటే "సర్వధర్మ సమభావం" అని గాంధీజీ నిర్వచించారు.

మతికలహాలు పునరావృతమౌతుండడం పట్ల విచారం ప్రకటిస్తూ, ప్రజలు తమ మతధర్మాలను పాటిస్తూ ఇతరమతాలను గౌరవించాలిగినప్పుడే భారతి దేశం సెక్యులరీ దేశం కాగలుగుతుంది.

అన్ని మతాల మౌలిక సూత్రాలను స్కూళ్ళలో కాలేజీలలో బోధించడం అవసరమని ఆయన అన్నారు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెస్సర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

తేదీ 5-2-1970

తెల్ల జొన్నలు	84-00	92-00
పచ్చి ,,	63-00	66-00
పచ్చి	56-00	58-00
పసుపు	390-00	430-00
కందులు	100-00	112-00
ఎర్రకందులు చిన్నవి	80-00	90-00
పెసలు	100-00	103-00
మినుములు	100-00	104-00
శనగలు	112-00	113-00
ఉలవలు	44-00	45-00
బల్లము	36-00	45-00
సజ్జలు	60-00	65-00
తైదలు	52-00	54-00
మక్క జొన్నలు	60-00	65-00
మిర్చి	380-00	525-00
చింతపండు	110-00	150-00
ఉల్లిగడ్డ	45-00	52-00
గోధుమలు	110-00	120-00
ఎర్ర గోధుమలు	—	—
నూనెలు	143-00	144-00
నువ్వులు	220-00	250-00
ఇలాంటి పలుకులు చిన్నవి	--	--
ఇలాతిపలుకులు పెద్దవి	214-00	215-00
ఆముదాలు	126-00	127-00
పెద్ద కందిపప్పు	146-00	148-00
చిన్న కందిపప్పు	138-00	140-00
మినపపప్పు	134-00	136-00
పెసరపప్పు	130-00	132-00
శనగపప్పు	145-00	148-00
పిరిశనగపప్పు	124-00	125-00
ధనియాలు	150-00	225-00
ఇలాతికాయ	122-00	125-00

మెదక్‌కు జూనియర్ కాలేజీ

మెదక్, ఫిబ్రవరి 5

మెదక్‌లోని ప్రభుత్వ మల్లికార్జున్ హైస్కూలును ఈ యేడాదినుండి జూనియర్ కాలేజీగా మార్చారు.

నేడే మధ్యాహ్నం 3-00కు విడుదల

"వినాయక చవితి"

(కొత్తప్రింటు)

ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జమున

సుభాష్-(ముషీరాబాద్)

రోజూ: 3-00 6-30, 9-30

రోజూ ఉదయం 11-00 గంటల ఆట

"దేవదాస్" కొత్తప్రింటు

నేడే విడుదల

పూర్ణా ఆర్టు పిక్చర్స్

'మాతృదేవత'

సంగీతం: మహాదేవన్ దర్శకత్వం: సావిత్రి

ఎన్. టి. రామారావు, సావిత్రి, శోభన్ బాబు, చంద్రకళ, నాగభూషణం, రేలంగి, విజయలలిత, బేబిరాణి

అప్సర-లాల్‌దర్వాజ, హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

నేడే గొప్ప పునఃప్రారంభం

నర్తనశాల

ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సావిత్రి, ఎల్. విజయలక్ష్మి

బాలాజీచిత్రమందిర్

ముషీరాబాద్ హైదరాబాద్

రోజూ 2-30, 6-00 9-30

నవయుగ

SHANTI

ఫిబ్రవరి 6, 7, 8 తేదీలు

రోజూ ఉ: 11-30 ఆట

ఎమ్. జి. ఎమ్. సమర్పించు

ఎలైన్ డెలన్, ఎన్-మార్‌గెట్

వాన్ హెస్లిన్ జాన్ పాల్స్

"ONCE A THIEF"

రాజేశ్వర్-సికింద్రాబాద్

నేడే చూడండి

ఉదయం 11-00 గం

ఉమా చండి గౌరి శంకరుల కథ

తా: ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజదేవి గిరిజ

అప్సర

రోజూ ఉ: 11-30 ఆట

ఫిబ్రవరి 6, 7, 8 తేదీలు

చుటరికాలు

సంగీతం: ఘంటసాల

తా: జగయ్య, కోటిన్ బాలు, సుమ్మడి, రేలంగి, కాంతారావు, జయంతి, లక్ష్మి

దీపక్

ఫిబ్రవరి 6, 7, 8, తేదీలు

రోజూ ఉ: 11-00 గంటల ఆట

పునర్జన్మ

(కన్నడ)

రంగనాథ్

ప్రతి రోజూ ఉదయం 10-30 గం

మంచి మనసుకు మంచి రోజులు

ఎన్. టి. రామారావు, రమణమూర్తి, రేలంగి, దేవికి, రాజసులోచన, గిరిజ

రేటు: 0-50, 0-80, 1-10, 1-50

7వ సంయుక్త వారం

కడుపుబ్బ నవ్వించే హాస్యరస చిత్రం

శంకర్ మూవీస్

"షర్ట్"

(ఈస్ట్‌మన్ కలర్)

సంజీ, ముంతాజ్, కుముద్ ఛుగాని, కె. ఎన్. సింగ్, రాజేంద్రనాథ్,

దర్శకత్వం: కేవల్ మిశ్రా

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

జమరుద్ హైదరాబాద్ ప్రకాష్ మహల్ హోటల్

ప్యారడైజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-30, 6-30 9-30

సంగమ్-నిజామ్

12-2-70 రిగ-హైదరాబాద్

8వ సంయుక్తవారం

కెమిసీ సమర్పించు హాస్యరస

పైసా యా ప్యార్

అశోక్‌కుమార్, మధుబాల, విశ్వజిత్, తనూజ, శశికళ, కుమార్

దర్శకత్వం జవర్ సీతారామన్

సంగీతం రవి

నవరంగ్ హైదరాబాద్ సుధ హైదరాబాద్

మినర్వా సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

సాదియా హైదరాబాద్

బి మరిదేశ్వరరావు అండ్ కంపెనీ రిలీజ్

TIVOLI

DAILY 3 SHOWS 3-30 6-30 & 9-30

2వ వారం

ఏజంట్ 007 బాక్సాఫీసు చరిత్ర సృష్టిస్తున్నది.



అడ్వాన్స్ బుకింగ్ ఉ: 10-00నుండి 12-00 గంటలు: ఆటల వేళల్లో

జయప్రదమైన 12వ సంయుక్త వారం



శాంతి-ఎయిర్ కూలు, హైదరాబాద్ చిత్రాణి-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

మరియు

నవీన్ పరంగల్ రమేష్ నిజామాబాద్ వెంకటలక్ష్మి బుమ్. ం

—ఎస్. ఎన్. ఎ. పి రిలీజ్

తంతితపాలాశాఖ

బల్బారిలో హెచ్. పి. టి. ఓ. అండ్ డిటిఓ భవనం నిర్మించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి అండ్ టి) 26 రిసర్కోర్స్ రోడ్, బెంగళూరు-1 వారు. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేదీలలో 18-2-70 మరియు 20-2-70 క్రమంలో పాడిగించారని ఇందుమూలమున తెల్పడమైనది: అంచనా ఖరీదు రు: 5,12,034 - ధరావతు రు: 10 241 - టెండర్ ఖరీదు రు: 15/- ఇంతకు పూర్వం ప్రచురించిన ఇతర నిబంధనలన్నీ మామూలే.

DAVP 710 (730) 69

ఆఖరు వేలం

సికింద్రాబాద్, సీతాఫల్ మండి-వారిస్‌గూడాలో స్వాధీనంతో

8-2-1970 తేది ఆదివారం ఉదయం 10 00 గంటలకు

ఆర్. సి. సి. లో నూతనంగా నిర్మించిన ఇలు నెం 12-10-103 12 అన్ని సౌకర్యాలు ఎలిగి రైల్వేస్టేషన్, బస్ స్టేజ్, మార్కెట్ ఉస్మానియా యూనివర్సిటీ సమీపమున పున్న ఇల్లు పైన పేర్కొన్న తేదీన ఆఖరు వేలంలో అమ్మబడును

ఆర్. ఆర్. ఆక్షనీర్స్

(రిజిస్టర్డ్ రిజిస్ట్రర్డ్)

ఉస్మాన్‌గంజ్ ఎదుట, తోప్‌ఖానాబోడ్

హైదరాబాద్ -12: ఫోన్: 51326

(B.A.P.)

మనుషులు మారాలి

39 వ సంయుక్తవారం

ప్రభాత్-హైదరాబాద్

సెలక్ట్-బోలారం

రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

నలొండ
సూర్యాపేట
రాయచూర్
మహబూబ్‌నగర్

విజయవంతమైన 15వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు : 2-30, 6-00, 9-30



దీపక్-హైద్రాబాద్ అంజలి-సికింద్రాబాద్

రామా వరంగల్ శ్రీనివాస్ ఖమ్మం

నేడే మధ్యాహ్నం 12-00 గంటలకువిడుదల

ప్రతి పాట ఒక హిట్

ప్రణయోత్సవంతో ప్రేమికులందరూ ఈ రోజు పాల్గొంటున్నారు

ట్వంటీత్ సెంచరీ

"ఇష్క్ పర్ జోర్ నహీ"

ఈస్ట్‌మన్ కలర్

ధర్మేంద్ర, సాధన, బిస్వజిత్, కామినీకౌశల్.

దర్శకత్వం: రమేష్ సైగల్ సంగీతం: ఎస్. డి. బర్మన్

విక్రాంతి ఎయిర్ కండిషన్డ్

పూర్తి వారం రోజులూ 4 ఆటలు:

ఆషా-పాలిబండ కల్పన-కవాడిగూడ

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: మ: 12-00, 3-15, 6-30, 9-30

మీ సీట్లు ముందుగా రిజర్వ్ చేసుకోండి.

అన్ని థియేటర్లలో ఉ: 11-00 నుండి 1-00 గంట మరియు ఆటల వేళల్లో

స్టేట్-బోయిగూడ విజయ-లాతూర్

-జగత్ పిక్చర్స్ రిలీజ్-

Printed by K. R. Pattabhiram at the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. NandaGopal, L.M.E.E., Editor: Gora Sastry

అగ్ని గుండాల ప్రాంతంలో సీసపు గనుల త్రవ్వకం ప్రారంభం

ఖమ్మంజిల్లాలో రాగి కోసం అన్వేషణ జరపాలని ముఖ్యమంత్రి సూచన

గుంటూరు, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

ఆర్థిక రంగంలో అభివృద్ధి సాధనకు వ్యవసాయ రంగంలో వలెనే ఖనిజ సంపదను వెలికితీసే విషయంలోకూడా నిష్పక్షపాతమైన కార్యక్రమాన్ని చేపట్టడం అవసరమని గనులు, లోహాల శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు అన్నారు.

గుంటూరు జిల్లా బండలమట్లు వద్ద సీసపు గనుల త్రవ్వకానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన నిన్న పై విధంగా అన్నారు.

దేశానికి అవసరమైన హాస్ ఫెరస్ లోహాలలో నాలుగవవంతు కాళికి ఆఖరుకు సగభాగం లభిస్తాయని పదవ ప్రణాళిక ఆఖరుకు స్వయంసమృద్ధి సాధించగలమని మంత్రి అన్నారు

సీసపునిల్వలు అగినంతగాలభిస్తే ఆ ఖనిజసంపద వినియోగానికి వీలైన ఒక కార్యాచరణ ఏర్పాటుచేస్తామనిఆయన చెప్పారు.

ఇంతవరకూ వెనుకబడివున్న వినుకొండ తాలూకా ఇక అభివృద్ధి కావడానికి అగ్నిగుండాల సీసపు రాగిగనుల ప్రాజెక్టు తోడ్పడుతుందని ఆ ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఈప్రాజెక్టుపై ఆరుకోట్లరూపాయలు వెచ్చించాలని నిర్ణయంతీసుకొన్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఖమ్మంజిల్లా మైలారంవద్ద రాగిఖనిజ అన్వేషణ కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని ముఖ్యమంత్రి కోరారు.

రాష్ట్రవాణిజ్య, గనుల వ్యవహారాల మంత్రి శ్రీ ఎ. ప్రసాదరావుకూడా సభలో పాల్గొన్నారు.

అగ్నిగుండాల సమీపంలోని బండలమట్లు పరిసరాలలో కోటి 20 లక్షల టన్నుల సీసమూ, 60 లక్షల టన్నుల రాగి లభించగలదని అంచనా వేసినట్లు భూగర్భ పరిశోధనాశాఖ అధికారి ఒకరు తెలిపారు.

ఆ ప్రాంతంలో లభించే ఖనిజాన్ని వినియోగానికి పంపించే నిమిత్తం ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ అనే సంస్థ ఒక కర్మాగారాన్ని ఏర్పాటుచేస్తున్నది. అక్కడ దొరికే ఖనిజంలో ఆరునుండి తొమ్మిదిశాతం మేరసీసమైన సీసం లభించగలదు. ఆ దిశలో ఆ కర్మాగారంలో 250 టన్నుల మేర సీసం వినియోగానికి సిద్ధమవుతుంది. మరి రెండేళ్ళలో రోజుకు 500 టన్నుల సీసం ఉత్పత్తి అవుతుంది.

క్రమంగా రోజుకురెండు వేలటన్నుల మేరసీసమైన సీసం ఉత్పత్తి అయ్యేట్టుగా ఆ కర్మాగారం ఉత్పాదక శక్తిని పెంచుతారు.

ప్రస్తుతం మనం సంవత్సరానికి 200 కోట్లరూపాయలమేర రాగి, సీసపు ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నాము. అగ్నిగుండాల గనులవల్ల చాలావరకు మన అవసరాలు తీరగలవని భావిస్తున్నారు.

కడపజిల్లాలోకూడా సీసం, రాగి తుత్తునాగం ఖనిజాలకోసం అన్వేషణ సాగుతున్నది. అగ్నిగుండాల గనులలో లభించినంతగా కడపజిల్లాలో లభించకపోయినప్పటికీ ఉత్పత్తి ఇతోధికంకావడానికి మాత్రం తోడ్పడుతుంది.

గుంటూరు ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్

గుంటూరు: ఫిబ్రవరి 5

గుంటూరు పట్టణ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల జిల్లాకేంద్రంలో జరిగినవి. నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ సుకలా వీరభద్రస్వామి ఉపాధ్యక్షుడు శ్రీ తాడికొండ రంగారావు, కార్యదర్శి శ్రీ పాట్టి రామారావు. సహాయ కార్యదర్శి శ్రీ తాడికొండ సాంబశివరావు, కోశాధికారి శ్రీ కొత్తమాసు నారాయణరావు.

నర్సాపూరు హైస్కూల్ విద్యార్థి సంఘం

నిర్మల్, ఫిబ్రవరి 5

నిర్మల్ తాలూకా నర్సాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘ వార్షిక ఎన్నికలు ఇటీవలజరిగాయి. కార్యవర్గ సభ్యులుగా ఈక్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు ఎమ్. రాజన్న ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూనుస్, సాంస్కృతిక కార్యదర్శి జి. నర్సారెడ్డి, ఆటల కార్యదర్శి అబ్దుల్ అజీజ్.

భైరాపురం సహకార సంఘం ఎన్నికలు

నిజామాబాద్, ఫిబ్రవరి 5

బాన్‌స్వాడ తాలూకా భైరాపూరం గ్రామంలో బహుళార్థ సహకార సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి శ్రీ జి. ముకుందరావు అధ్యక్షత వహించారు.

కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరావు (భైరాపురం) ఉపాధ్యక్షుడు శ్రీ టి. సాయన్న (భైరాపురం). కార్యదర్శి శ్రీ టి. సాయిలు (భైరాపురం), డైరెక్టరు: శ్రీయుతులు వట్టిరాములు (భైరాపురం), శంభు నింగప్ప (బీర్కూర్) అందె మొగలయ్య (తిమ్మాపూర్.) ముసలి పీరయ్య (మల్కాపూర్), కె. బాలయ్య (భైరాపూర్).

రాజేంద్రనగర్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ప్రాథమికోపాధ్యాయుల సంఘం రాజేంద్రనగర్ సమితిశాఖ వార్షికసమావేశం ఇటీవల మూసాపేటలో జరిగింది. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. సూర్యారావు అధ్యక్షత వహించారు నూతన సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈక్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ జి. మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ వీరహనుమాన్లు, కార్యదర్శి శ్రీపి. గురునాథ్, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్. వాసుదేవాచారి, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ కె. నారయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. సదానందరెడ్డి.

జగిత్యాల అభ్యుదయ కళామండలి ఉత్సవం

జగిత్యాల, ఫిబ్రవరి 5

జగిత్యాలలో ఇటీవల అభ్యుదయ నాటక కళామండలి వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఉపాధ్యక్షుడు శ్రీ వనమాల లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.

ఆధునిక సాహిత్యము అనే శీర్షికపై శ్రీయుతులు శుకశ్రీ సంపత్కుమారాచార్యులు, శ్రీనివాసాచార్యులు, నరసింహాచార్యులు ప్రసంగించారు. ఈ సమావేశంలో శ్రీ శుకశ్రీకి సన్మానం చేసారు.

శ్రీ శుకశ్రీ అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనంలో శ్రీయుతులు కోవెల సంపత్కుమారాచార్యులు, అచ్చి శ్రీనివాసాచార్యులు, బనమంచి కైలాసపతి ప్రభృతులు స్వీయకవితాగానం చేసారు

అభ్యుదయ నాటక కళామండలి వారు భీమ రావణ, కర్ణ ఏకపాత్రాభినయాలు జరిపారు.

భారతీయ దళిత జాతుల లీగ్ బేగంపేట శాఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 5

భారతీయ దళితజాతుల లీగ్ బేగంపేటశాఖ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. స్వామి ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. పోచయ్య, సహాయ కార్యదర్శి శ్రీ జి. ఎస్. రాజలింగం, కోశాధికారి శ్రీ పి ఆర్ ఎల్లయ్య, సభ్యులు శ్రీయుతులు ఎస్. లింగమయ్య, పి. దేవదాసు, సి. దశరాజ్, బి. జానయ్య, ఎ. రాములు, పి. సాయిలు, యు. కిష్టయ్య లింగమయ్య. డి. పోచయ్య బి. స్వామి, జి. ఎస్. శాంతిలాల్.

ఉపముఖ్యమంత్రి పద్దకు విద్యుత్ ఇంజనీరింగ్ సిబ్బంది రాయబారం

హైదరాబాదు, ఫిబ్రవరి 5

రాష్ట్ర పబ్లిక్ వర్క్సు విద్యుచ్ఛక్తి ఇంజనీరింగ్ విభాగం నాలవ తరగతి ఉద్యోగుల సంఘం తరిపున ఒక ప్రతినిధి వర్గం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీజె.వి నరసింగరావును గత నెల 27న కలుసుకొని నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను చర్చించారు.

ఈ ఉద్యోగులు ఎర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి వారికి న్యాయం జరిగేటట్లు చూస్తానని ఉపముఖ్యమంత్రి తనను కలుసుకొన్న ప్రతినిధి వర్గానికి చెప్పారు.

కామారెడ్డి సమితి స్థాయి సంఘ సమావేశం

(ఆంధ్రభూమి విశేష)

నిజామాబాద్, ఫిబ్రవరి 5

కామారెడ్డి పంచాయితీ సమితికి చెందిన పశువైద్య, వ్యవసాయశాఖల స్థాయి సంఘం ఇటీవల సమావేశమై 1969-70 సంవత్సరపు రిబ్బీ పథకాన్ని ఆమోదించారు.

బావులు త్రవ్వుకున్న వ్యవసాయదారులను సబ్సిడీపథకం క్రింద 25శాతం సబ్సిడిని మంజూర్ చేయు నిశ్చయించారు ఎలక్ట్రిక్ మోటార్లు కొనుగోలుకు, సబ్సిడీ బావుల త్రవ్వకానికి అవసరమయ్యే మొత్తాల మేరకు రుణాలు ఇవ్వవల్సిందిగా కోరుతూ రైతులు దాఖలు చేసిన దరఖాస్తులను మంజూర్ చేయవల్సిందని భూమి తనఖాబ్యాంకుకు కమిటీ సిఫార్సు చేసింది

హరిజన విద్యార్థులకు విద్యా సౌకర్యాలను కల్పించడానికై మూడువందల రూపాయలనూ, కరువు నివారణ పథకం క్రింద మూడు దావుల నిర్మాణానికి, మహిళల సంక్షేమార్థం ఒక కుటీర కేంద్రాన్ని ఏర్పాటుచేయటానికి, తదితర కార్యక్రమాలను ఈ కమిటీ తీర్మానంలో ఆమోదించింది.

గుజరాత్‌లో ప్రాజెక్టుకు 3.5 కోట్ల డాలర్ల రుణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 (రాయిటర్)

భారత దేశం పశ్చిమ-మధ్య ప్రాంతంలో ఏడులక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికి ఉద్దేశించిన ప్రాజెక్టు నిర్మాణవ్యయంలో దాదాపు 50 శాతం సొమ్ము మూడు సంవత్సరాల కాలపరిధి గల రుణం మంజూరు చేయడానికి నిశ్చయించినట్లు అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ నిన్న ప్రకటించింది.

గుజరాత్ రాష్ట్రంలో మహీందేశపై కడప ప్రాజెక్టు పథకాన్ని 1954 సంవత్సరంలోనే ప్రారంభించారు. కాని దసాబ్బావంపన్ల ప్రాజెక్టు నిర్మాణం పనులు మందకొడిగా సాగుతున్నవని అంతర్జాతీయాభివృద్ధి సంస్థ జారీ చేసిన ప్రకటనలో చెప్పారు.

అంతర్జాతీయాభివృద్ధి ప్రకటించిన రుణాన్ని డామ్ నిర్మించడానికి, రిజర్వాయర్ నిర్మించడానికి, ప్రాజెక్టు కింద ఆనుబంధమైన కాలువల త్రవ్వకానికి టూములను సాగుబడికి యోగ్యంగా చేసే కార్యక్రమాలకు వినియోగిస్తారు.

1975 వ సంవత్సరం మధ్యకాలంలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత ఆ ప్రాంతంలో వ్యవసాయోత్పత్తి 20 కోట్ల రూపాయలకు పైగా పెరుగుతుందని భావిస్తున్నారు.

సులభమైన వాయిదాల్లో
ఆటోవాహనాన్ని స్వంతం చేసుకోండి,

	నెలసరివాయిదా
తేల్వాండ్	రు: 2,000/-
ఎల్-12 టక్ (బెంజ్)	1,850/-
ఎల్. పి-12 టక్ (బెంజ్)	1,850/-
ఎంబాసిడర్ కారు—	రు. 580/-
ఆటోరిక్షా —	రు. 290/-
తేలికవాహనాలు —	రు. 110/-

మామూలు ప్రాథమిక చెల్లింపు
మామూలు వడ్డీ
వెంటనే డెలివరీ
వివరాలకు సంప్రదించండి:
కె. ఎస్. ఆటో హైర్ ప్రొమోటర్స్ (ప్రై) లిమిటెడ్.
4-1-394/ఏ, ఆబిడ్ రోడ్: (ప్యాలెస్ టాకీసుపక్క)
హైదరాబాద్-1 ఫోన్: 53351

H.A.

వినయ ఇన్‌వెస్ట్‌మెంట్స్ అండ్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ (ఆ.ప్ర.)
అమెరికన్ కల్చరల్ సెంటర్ ఎదుట: సికిందరియాబోడ్,
హైదరాబాదు - 4

దీనవ తెల్పిన కొత్తచిట్టీల గ్రూపుల మొదటి పాటను ప్రకటిస్తున్నాము.

చిట్టీ మొత్తం	సభ్యులు నెలకు	నెలసరి వాయిదాపైకం	చేరవలసిన తేదీ.
1,000	25	రు: 40-00	14-2-70
5,000	40	రు: 125-00	14-2-70
10,000	40	రు: 250-00	3-3-70
1,000	40 వారాలు	ప్రతివారం రు:25-00	14-2-70

పైన పేర్కొన్న తేదీలలోపున సభ్యులుగా చేరండి:
మీ అవసరాలకు మా సహాయం పొందండి:
నిల్వల అలవాటు చేయండి:
మీ ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తాము:
త్వరగా చేరండి:

ఎమ్. రామచందరావు
మేనేజింగ్ డైరెక్టర్

ఆకాశవాణి

శనివారం 7-2-1970

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)
62.50 మీ (4800 కిలోహెర్జ్)
ఉ॥ 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోహెర్జ్)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు
30.86 మీ (9720కిలోహెర్జ్)
మ॥ 12-30 నుండి సా 3-00 వరకు
సా॥ 5-55 నుండి రా॥ 11-05 వరకు
ఉ॥ 6-25 సుప్రభాతం 6-30 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 చిత్రసీమ 7-30 గానమంద 7-45 సంకీర్తనం 8-00 హిందీలోవార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడవారి 9-00 వాతావరణ సూచన ప్రసారి సమాప్తి.

12-00 ప్రాథమిక పాఠశాలలకు 12-25 విరామసంగీతం.

12-30 కార్మికులకార్యక్రమం 1-00 మంచాల జగన్నాథరావు: వీణ 1-30 ఆంగ్లములోవార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన విశాఖపట్నం పాటలు 2-30 బాలానందం 3-00 ప్రసారి సమాప్తి.

సా॥ 5-55 ప్రసారి విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపలం మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట 7-30 చిత్రసీమ 7-45 పరివర్తన నాటిక 8-00 మంచాల జగన్నాథరావు: వీణ 8-45 హిందీలో వార్తలు (కడప, విశాఖపట్టణాలు మాత్రము) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 సమస్యాపూరణం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (డిల్లీ నుండి రిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5-55 నుండి 11-05 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాదు-బి

217.4 మీ (1380 కిలోహెర్జ్)
ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆంగ్లములోవార్తలు 6-45 ప్రాథమిక సంగీత 7-00 భక్తిగీత 7-30 ప్రసారి సమాప్తి.

మ॥ 2-00 చిత్రపటగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగంధసంగీత 2-30 కన్నడ కార్యక్రమము 2-55 విరామ సంగీతం 3-00 ప్రసారి సమాప్తి

రా॥ 8-00 కె.ఎమ్. జేగ్ 8-15 రేడియో వార్తాప్రసారం 8.25 కె ఎమ్. జేగ్ 8-45 హిందీలో వార్తలు 9-00 చిత్రపటగీత 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 శాస్త్రీయసంగీత 10-30 జనగణమన ప్రసారి సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)
ఉ॥ 6-00 సుప్రభాతం, శుభోదయం ప్రసారి విశేషాలు 6-10 భక్తి రంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూర్యకాంతావళి 6-50 బాలంపనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ దేశభక్తి గీతం 7-30 పాలవెల్లి 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 ఇవటూరి విజయేశ్వరరావు 9-00 ప్రసారి సమాప్తి.

12-00 ప్రాథమిక పాఠశాలలకు 12-25 విరామ సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 హైదరాబాద్ ఎ వలె 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పసిడిపంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.

సా॥ 5-30 ఇవటూరి విజయేశ్వరరావు 5-55 సానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సంప్రదాయ సంగీతం 6-25 వ్యవసాయదారులకు 6-30 కల్పలత 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసేమలు 7-45 పరివర్తన నాటిక 8-00 యువజనుల సమస్యలు 8-15 రేడియో వార్తా ప్రసారం 8-25 ప్రాదేశిక్ సుగం సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 సమస్యాపూరణం 9-30 అఖిలభారతి సంగీత కార్యక్రమము (డిల్లీనుండి రిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11.05 జనగణమన, ప్రసారి సమాప్తి.

ADD COLOUR TO YOUR LIFE
LEARN camel CRYLIN® PAINTING

Under expert guidance you can learn the most popular Camel Crylin Painting—on fabric and other articles

- Duration one month, tutions thrice a week
- Convenient timings
- Only limited seats. Hurry, enrol your name immediately.
- Fee—very nominal Rs. 22/- only, for complete course

FREE Crylin colours, Brush, medium & design book is given free to every student

CLASSES COMMENCE FROM 10-2-70
SELECT ANY CENTRE OF YOUR CHOICE

1. Mrs. Gurusharan Jaggi, C/o. Major D. S. Jaggi, 274/3, Mahamedi Lines, Hyderabad-8.
2. Mrs. Chitra Radhakrishnan, 100, Marredpally, Secunderabad. Phone No. 77123.
3. Mrs. C. M. Kochar, C/o. Major S. S. Singh Kochar, 47/4, Mehdi Patnam, Humayun Nagar, P.O., Hyderabad-28.
4. Miss. Shahnaz Rahman, Rahman's Montessory and Primary School, Phone No. 33028. 266-3 RT, Vijaynagar Colony, Near Bus Stand, Hyderabad.
5. Mrs. Uma Jain, C/o. M/s. Amichand & Sons, 98, Tower S[illegible], Secunderabad. Phone No. 73831.
6. Mrs. Engineer, Deccan Seva Sadan, Opp. YMCA, Secunderabad Court Office Compound, Behind Caltex Pump.
7. Mrs. C. M. Kochar, 143, Chotisara Hussani Alam, Hyderabad.
8. Mrs. Marium Begum, C/o. S. A. Rahim, 3-5-855/2, Hyderguda, Hyderabad-1. Phone No. 77123
9. Mrs. Sudha Reddy, Phone No. 37206, C/o. C. K. Reddy, (Dy. Commissioner of Police), 6-2-975, Rajbhavan Road, Khairtabad, Hyderabad.
10. Mrs. Usha Shree Ramlu, C/o. Sri C. B. Lingappa, 5-1-62, Red Cross Road, Behind Sun Lodge, Secunderabad.
11. Miss. Shahnaz Rahman, 370/1, Himayatnagar Road No. 2, Hyderabad-29. Phone No. 33028.
12. Mrs. Saroj Maha, Phone No. 53848, Sri Gujrati Vidya Mandir, 8-4-259, Bank Street, Girraj Lane, Hyderabad.
13. Mrs. Chandra Singh, C/o. Dr. M. Singh, 8, Mehdipatnam, Phone No. 79329, Hyderabad-28.
14. Miss. Vidya Manjiri, 223/C, Krishna Bhavan, Marredpally, Secunderabad.